
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ **కోనసీమ** జిల్లా వార్తలు

గురువారం 13 మార్చి 2025 | 5

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (గురు) సా.6.21
సహరి (శుక్ర) ఉ.4.51



చెప్పతరమా.. 6

ఉప్పుచేప!

- మాంసాహార వంటల్లో ప్రత్యేకం
- హోటళ్లలో, వేడుకల్లో స్పెషల్ డిష్
- ఉప్పాడలో భారీస్థాయిలో తయారీ
- విదేశాలకు సైతం ఎగుమతులు

విజయ కేతనం!



- పిఠాపురం వేదికగా రేపే జనసేన 12వ రాష్ట్ర ఆవిర్భావ పండగ
- రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల మంది వస్తారని అంచనా
- పిఠాపురంలో పవన్ అఖండ విజయం నేపథ్యంలో ఇక్కడే సభకు మొగ్గు
- సభకు జయకేతనంగా నామకరణం.. ద్వారాలకు మన ప్రాంతీయుల పేర్లే
- సభలో మహిళలు, మత్స్యకారులు, యువత, రైతు ప్రతినిధుల ప్రసంగాలు
- అటు ఉమ్మడి జిల్లా కేంద్రంగా అయిదేళ్లలో ఉవ్వెత్తున జనసేన పోరాటాలు
- అప్పటి అధికార వైసీపీపై ఇక్కడ నుంచే స్వయంగా పవన్ దండయాత్ర
- రైతు సౌభాగ్య దీక్ష నుంచి వారిని ఆదుకోవడం వరకు ఎన్నో మైలురాళ్లు
- అటు ఎన్నికల్లో సునామీ తీర్పుతో జనసేన వెంట నడిచిన గోదావరి జనం
- వైసీపీకి ఒక్క సీటూ రానివ్వనన్న పవన్ శపథాన్ని నిజం చేసిన గోదారోళ్లు
- జనసేన రాజకీయ చరిత్రలో ఉమ్మడి జిల్లాకు ఎప్పుడూ ప్రత్యేక స్థానమే



పిఠాపురం మండలం చిత్రాడలో జనసేన ఆవిర్భావసభ 'జయకేతనం' కోసం వేదిక.. డిప్యూటీ సీఎం పవన్ రాక నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల, కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్, కాకినాడ ఎస్పీ బిందుమాధవ్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వేదికగా జనసేన పార్టీ జయకేతన సభకు సర్వసన్నాహాలు చేస్తోంది. పిఠాపురం కేంద్రంగా పార్టీ 12వ రాష్ట్ర స్థాయి ఆవిర్భావసభకు కనివినీ ఎరుగని భారీ ఏర్పాట్లు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కనివినీ ఎరుగని సునామీ విజయం సాధించి ఉవ్వెత్తున ఎగసిన జనసేన తన విజయ ప్రస్థానాన్ని గోదావరి జిల్లా వేదికగా పంచుకోవాలన్న సంకల్పంతో ఇక్కడే సభను నిర్వహిస్తోంది. అటు పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అనేక ఆటుపోట్ల తర్వాత తొలిసారి ఎమ్మెల్యేగా విజయం రుచి చూసి రాష్ట్ర రాజకీయ దశ, దిశను గోదావరి జిల్లా నుంచే మార్చినందున పిఠాపురం ఎమ్మెల్యే హోదాలో సభను ఇక్కడే నిర్వహిస్తున్నారు. మరోపక్క జనసేన అంటే ఉమ్మడి తూర్పు అనేలా పార్టీ ప్రస్థానం గడచిన పన్నెండేళ్లలో సాగింది. పవన్ ఉద్యమాలకు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు.

అందరి దృష్టి ఇక్కడే...

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో అంచనాలకు మించి విజయవంతం చేసేందుకు ఆ పార్టీ ఎక్కడికక్కడ పక్కా ఏర్పాట్లు చేస్తోంది. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలంగాణ, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల నుంచి లక్షల మంది సభకు వస్తారని అంచనా. దీంతో స్వయంగా మంత్రి నాదెండ్ల కాకినాడలోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. సభకు వచ్చే వీరికి ఎక్కడా ఏ ఇబ్బంది ఎదురు కాకుండా వేలాదిమంది పోలీసులు, అంబులెన్స్‌లు, భోజన వసతి కల్పిస్తున్నారు. అయితే తొలుత అమరావతిలో మూడు రోజులు నిర్వహించాలని భావించిన ఆవిర్భావ సభను ఆ తర్వాత గోదావరి జిల్లాకు మార్చారు. జనసేనకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా సెంటిమెంట్‌గా మారిన నేపథ్యంలో ఇక్కడి నుంచే తన విజయకేతన సభను నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో పవన్ సైతం సభావేదికకు విజయకేతన సభ అని స్వయంగా నామకరణం చేశారు. అలాగే సభకు మూడు ప్రవేశ ద్వారాలు ఏర్పాటుచేయగా, వాటికి పిఠాపురం రాజా శ్రీరాజా సూర్యారావు బహదూర్, విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో అందరి దృష్టి పిఠాపురంపైనే పడింది. తనకు రాజకీయంగా అండగా నిలబడుతోన్న గోదావరి జిల్లాలోని పిఠాపురం నుంచే 2024లో బరిలోకి దిగారు. అఖండ మెజార్టీతో విజయం సాధించి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి డిప్యూటీ సీఎం అయ్యారు. ఈ నేపథ్యంలో రాజకీయంగా తిరుగులేని విజయం సాధించిపెట్టడంతో గోదావరి జిల్లాపై మరింత ప్రేమతో ఇక్కడి నుంచే తన విజయ ప్రస్థానం పంచుకోవాలని పవన్ భావిస్తున్నారు. అటు సభలో పిఠాపురంలో తనను గెలిపించిన ప్రజలకు పవన్ ధన్యవాదాలు తెలపనున్నారు. మరోపక్క సభ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం ఐదు గంటలపాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవన్‌కల్యాణ్ ప్రసంగంతో సభ ముగుస్తుంది.

పోరాటమే ఊపిరిగా..

జనసేన పార్టీ పుట్టిందే ప్రజాసమస్యలపై పోరుకోసం. పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి వచ్చిన వరకు ఇన్నేళ్లలో ఎన్నో సమస్యలపై జనంకోసం జనసేన పోరాటాలు చేసింది. స్వయంగా పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అనేక సమస్యలపై పోరాటాలను తూర్పుగోదావరి జిల్లా నుంచే ప్రారంభించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, అక్రమాలపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కదిలి అప్పటి సర్కారు వెన్నులో వణుకు పుట్టించారు. దీంతో జనం తమ సమస్యల కోసం ఎన్నోసార్లు జనసేనవైపు చూశారు. ఉమ్మడి జిల్లాలో గత వైసీపీ పాలనలో అన్నదాతలు తీవ్రంగా నలిగిపోయారు. సాగునీటి నుంచి గిట్టుబాటు ధర వరకు సమస్యలే. దీంతో 2019 డిసెంబరులో కాకినాడ కేంద్రంగా రైతు సౌభాగ్య దీక్షతో ప్రభుత్వాన్ని కదిలించారు. రహదారుల గుంతలతో జనం పడుతున్న నరకయాతన నేపథ్యంలో ప్రభుత్వాన్ని కదిలించడం కోసం 2021 అక్టోబరులో రాజమహేంద్రవరంలో పవన్ పర్యటించారు. స్వయంగా రహదారులపై గుంతలు పూడ్చారు. 2022లో కౌలురైతు భరోసా యాత్ర పేరుతో మండపేటలో అన్నదాతల కుటుంబాలకు సొంతంగా చెక్‌లు పంపిణీ చేశారు. ఇలా ఒకటేంటి అనేక సమస్యలపై చలించి కదిలారు. ఇలా ప్రతి కష్టంలోను జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రజా సమస్యలపై ఉద్యమమై కదిలింది. అనేకసార్లు పవన్ మాట్లాడుతూ జనసేనకు అధికారం ముఖ్యం కాదని జనం సమస్యలు పరిష్కారమే కీలకమని ప్రకటించారు. ప్రజల కోసం ప్రభుత్వాలపై ఎంత వరకు అయినా పోరాడుతుందని చేసి చూపించారు. దీంతో గడచిన అయిదేళ్లలో గోదావరి జిల్లా ప్రజల గుండెల్లో మరింతగా నాటుకుపోయింది. దీని ఫలితంగా పంచాయతీ, జడ్పీ, మున్సిపల్ ఎన్నికల్లో చిన్నచిన్న విజయాలతో జిల్లాలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనసేనకు టీడీపీతో పొత్తు కుదరడంతో ఆ కలయిక గోదావరి జిల్లాలో ఓట్ల సునామీ సృష్టించింది. దీంతో అరాచక ప్రభుత్వాన్ని దించి కూటమి ప్రభుత్వం గద్దెనెక్కింది. అయితే అధికారం అండతో గత వైసీపీ ప్రభుత్వం గోదావరి జిల్లాను ధ్వంసం చేసి అరాచకంగా మార్చేసిందని ఎన్నికలప్పుడు పవన్ ధ్వజమెత్తారు. అందుకే గోదావరి జిల్లాలో వైసీపీకి ఒక్క సీటు కూడా రాకుండా చూసుకునే బాధ్యత తనది అని హెచ్చరించారు. పవన్ చేసిన శపథానికి గోదావరి ప్రజలు అండగా నిలబడి నిజం చేశారు. ఉమ్మడి జిల్లాలో ఒక్కటంటే ఒక్క సీటూ వైసీపీకి రాకుండా గుండా సున్నా మిగిల్చారు.

సీసీ కెమెరాల నిఘాలో.. పదో తరగతి పరీక్షలు

అమలాపురం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాల నిఘాలో కట్టుదిట్టమైన భద్రతా చర్యల నడుమ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. తొలుత అమరావతినుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ముఖ్యకార్యదర్శులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15న నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో మూడో శనివారం సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తడిచెత్త, పొడిచెత్త గుట్టల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సీపీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ పీడీ వి.శివశంకరప్రసాద్, ఎస్‌బీసీ కృష్ణమూర్తి, డీపీవో డి.శాంతలక్ష్మి, డీఎంహెచ్‌వో ఎం.దుర్గారావుదొర, డీసీహెచ్‌ఎస్‌కార్తీకొరెడ్డి,ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ సీహెచ్‌ఎన్వీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 524మంది గైర్హాజరు

అమలాపురం టౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జిల్లాలో బుధవారం ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వనుము సోమశేఖరరావు తెలిపారు. ఆలమూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండపేటలోని ప్రభుత్వ, శ్రీవైష్ణవి, రామచంద్రపురంలోని నారాయణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పరీక్షాకేంద్రాలను ఆయన పరిశీలించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 524మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు తెలిపారు. జనరల్ ఇంటర్మీడియట్ పరీక్షకు 10,330మంది విద్యార్థులకుగాను 9970 మంది హాజరుకాగా 360మంది గైర్హాజరయ్యారు. సబ్జెక్టులవారీగా భౌతికశాస్త్రం పరీక్షకు8611మందికి 8387మంది,అర్థశాస్త్రం పరీక్షకు 1719మందికి 1583మంది హాజరయ్యారు. ఒకేషనల్‌లో 2414 మందికిగాను 2254మంది హాజరయ్యారన్నారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా కోనసీమను తీర్చిదిద్దేందుకు చర్యలు

- ఉత్సవాల నిర్వహణకు యాత్రికుల సేఫ్టీ కమిటీ ఏర్పాటు
- 17 ముఖ్య ఆలయాల్లో ఉత్సవాల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

అమలాపురం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా కోనసీమ జిల్లాను తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్టు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రముఖ దేవాలయాల్లో ఉత్సవాల నిర్వహణపై కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ, దేవదాయ, పోలీసు అధికారులతో కలెక్టరేట్‌లో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. హిందూ ధర్మం పరిఢవిల్లే రీతిలో 17ముఖ్య ఆలయాలు కోనసీమలో ఉన్నాయన్నారు. ఉత్సవాలపై ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు వార్షిక క్యాలెండర్‌ను రూపొందించాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఉత్సవ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లకు జేసీ అధ్యక్షతన జిల్లా భక్తులు-యాత్రికుల సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో ప్రధానంగా అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం, ద్రాక్షారామ భీమేశ్వరస్వామి శివరాత్రి, వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామివారి వార్షిక తీర్థ కల్యాణం, అయినవిల్లి శ్రీసిద్ధివినాయకస్వామి, అప్పనపల్లి శ్రీబాలబాలాజీ దేవస్థానం ఉత్సవాల ఏర్పాట్లపై మాస్టర్ ప్లాన్‌ను రాబోయే 25ఏళ్లకుగాను దేవదాయ,రెవెన్యూ అధికారులు రూపొందించాలన్నారు. పోలీసు అధికారులు సూచించిన భైరవపాలెం మాగసాని తిప్ప, మావుళ్లమ్మజాతర ఉత్సవాల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు కమిటీ పర్యవేక్షణలో చేపడతామని తెలిపారు. జేసీ టి.నిషాంతి మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు ఈవెంట్ల వారీగా చెక్‌లిస్టులు, ఆగమనశాస్త్ర ప్రకారం ఏర్పాట్లు ఉండాలన్నారు. డీఆర్వో బీఎల్ఎన్ రాజకుమారి, ఆర్డీవో కె.మాధవి, అదనపు ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్, డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్, దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, దేవాదాయశాఖ ఈవోలు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు..

వైసీపీ యువత పోరు



కలెక్టరేట్‌లో డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు విశ్వరూప్

అమలాపురంటౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో వైసీపీ ఆధ్వర్యంలో యువత పోరుబాట కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అమలాపురం నల్లవంతెనకు సమీపంనుంచి కలెక్టరేట్ వరకు వైసీపీ జిల్లాశాఖ అధ్యక్షుడు పినిపే విశ్వరూప్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పాదయాత్రగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. జిల్లానలుమూలల నుంచి 600మంది నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. కలెక్టరేట్ గేటువద్ద పోలీసులు సరైన చర్యలు చేపట్టకపోవడం, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు లోనికి వెళ్తానని, తనకు అనుమతి ఇవ్వాలని కోరడంతో పోలీసులు గేటుతీయగా ఒక్కసారిగా పార్టీ శ్రేణులు కలెక్టరేట్‌లోకి చొచ్చుకువచ్చారు. ఒకవైపున కలెక్టర్ మహేష్‌కుమార్ అధ్యక్షతన ఉన్నతాధికారుల సమావేశం జరుగుతుండగా డీఆర్వోకార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంత జరుగుతున్నా పోలీసులు చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. లోనికి చొచ్చుకు వచ్చిన పార్టీ శ్రేణులను బయటికి పంపించేలా కూడా పోలీసులు వ్యవహరించకపోవడాన్ని పలువురు తప్పు పడుతున్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి బీఎల్ఎన్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వైసీపీ జిల్లా అధ్యక్షుడు విశ్వరూప్ మాట్లాడుతూ రాష్ట్రంలో 11లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, మాజీ ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్‌కుమార్, చిర్లజగ్గిరెడ్డి, పాముల రాజేశ్వరిదేవి, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, నియోజకవర్గ కోఆర్డినేటర్లు గన్నవరపు శ్రీనివాసరావు, పిల్లి సూర్యప్రకాష్, విప్పర్తి వేణుగోపాలరావు, పితాని బాలకృష్ణ, పార్టీరాష్ట్ర కార్యదర్శులు దంగేటి రాంబాబు, చెల్లుబోయిన శ్రీనివాసరావు, పినిపే శ్రీకాంత్, కుడుపూడి భరత్‌భూషణ్, కుడుపూడి భాగ్యలక్ష్మి, కాశి బాల మునికుమారి, రెడ్డి సత్యనాగేంద్రమణి, యిళ్ల శేషారావు, పందిరి శ్రీహరి, వంటెద్దు వెంకన్నాయుడు, కుడుపూడి బాబు, గెడ్డం సంపదరావు, సంసాని నాని, దంగేటి రుద్ర పాల్గొన్నారు.

2029 నాటికి పేదలందరికీ ఇళ్లు

» కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం,మార్చి 12(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారంలో భాగంగా 2029నాటికి రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు అందించాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. జిల్లాలో అసంపూర్తిగా నిలిచిపోయిన గృహనిర్మాణాలను పూర్తిచేసేందుకు 10,767మంది లబ్ధిదారులకు రూ.6.53 కోట్లు అదనపు ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం గృహనిర్మాణ సంస్థ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతుల వారికి రూ.50వేలు, గిరిజన తెగలకు రూ.75వేల చొప్పున అదనపు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రధానమంత్రి ఆవాసయోజన 1.0లో ఇళ్లు మంజూరై వివిధ కారణాలతో వివిధ దశల్లో నిలిచిపోయిన నిర్మాణాలను పూర్తిచేసేందుకు ప్రభుత్వం అదనపు ఆర్థికసాయం ప్రకటించిందన్నారు. పీఎంఏవై 1.0 గ్రామీణ్, అర్బన్ పథకాల్లో 10,767మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల గృహనిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయినట్టు గుర్తించామన్నారు. గృహనిర్మాణ సంస్థ అధికారులతో పాటు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు గృహనిర్మాణాలను సత్వరం పూర్తిచేసేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో గృహనిర్మాణ సంస్థ పీడీ ఎంవీ నరసింహారావు, డీఎల్డీవో రాజేశ్వరరావు, జీఎస్‌డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ సువిజయ్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

'బైపాస్‌రోడ్డు భూసేకరణ పనులు త్వరగా పూర్తిచేయాలి'

నర్సాపురం బైపాస్ రోడ్డు భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి జాతీయ రహదారులశాఖ టెండర్లు జారీ చేసేందుకు వీలుగా భూములను అప్పగించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. అధికారులతో బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించి భూసేకరణ ప్రక్రియ, భూముల సేకరణ, అప్పగింత, కోర్టు కేసుల పెండింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 98శాతం భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందన్నారు. గుడిమెళ్లంకలో ఒక రైతు బైపాస్‌రోడ్డు తన పొలం మధ్యనుంచి వెళ్తున్నందున నష్టపరిహారాన్ని పెంచి ఇవ్వాలని 2023లో కోర్టులో వేసిన కేసు పెండింగ్‌లో ఉందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జేసీ టి.నిషాంతి, ఆర్డీవో కొత్త మాధవి, హైవే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.నిక్కిక్రేజ్, సఖినేటిపల్లి, మలికిపురం తహశీల్దార్లు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం ప్రగతిని సాధించే దిశగా పీ-4: కలెక్టర్



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం టౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ప్రతి కుటుంబం ప్రగతిని సాధించే దిశగా స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పీ-4ను ప్రభుత్వం అమలు చేస్తుందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. అత్యంత పారదర్శకంగా ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో పీ-4ను అమలు చేస్తారని ఆయన చెప్పారు. ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యం క్యూఆర్ కోడ్‌తో కూడిన గోడపత్రికను కలెక్టరేట్‌లో బుధవారం కలెక్టర్ ఆవిష్కరించారు. సమాజంలో ఉన్న 20శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి పీ-4 మోడల్ భాగస్వామ్యం ద్వారా పదిశాతం మంది ఉన్న అధిక సంపన్న వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడమే లక్ష్యంగా కార్యక్రమంలో చేపట్టారన్నారు. కార్యక్రమంలో జేసీ టి.నిషాంతి, ఆర్డీవో కె.మాధవి, సీపీవో వెంకటేశ్వర్లు, శంకరరావు పాల్గొన్నారు.

438 ఆక్వా చెరువులను ధ్వంసం చేయాలి: కలెక్టర్

జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 438 ఆక్వా చేపల చెరువులను త్వరితగతిన ధ్వంసం చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం చెరువుల ధ్వంసం అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించిన చెరువుల్లో ఇప్పటివరకు 84 మాత్రమే ధ్వంసం చేశారని, మిగిలిన 354 చెరువులను ఏప్రిల్ 15నాటికి పూర్తిగా ధ్వంసం చేయాలని ఆదేశించారు. సంబంధిత రైతులకు నోటీసులు అందించి పర్యావరణ జరిమానాగా ఎకరాకు రూ.10వేలు, నీటి కాలుష్యానికి మరో రూ.10వేలు చెల్లించాలని సూచించాలన్నారు. ఎస్పీ బి.కృష్ణారావు, జేసీ టి.నిషాంతి, మత్స్యశాఖ జేడీ ఎం.శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శంకరరావు, తహశీల్దార్లు సుబ్రహ్మణ్యాచారి, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేసేందుకు సలహాలు ఇవ్వండి'

ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు భారత ఎన్నికల సంఘం చర్యలు చేపట్టిందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను ఈనెల 31వతేదీ నాటికి అందజేయాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో నూతన సంస్కరణలు తీసుకువచ్చే లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుంచి సలహాలు, సూచనలు ఆహ్వానిస్తుందన్నారు.



ఉప్పాడలో ఎండలో ఆరబెట్టిన చేపలు

చెప్పతరమా...

ఉప్పు చేప

ఉప్పుచేప.. పప్పుచారు రుచి మనవాళ్లకు తెలిసినంతగా మరొకరికి తెలీదేమో. తరతరాల నుంచి ఈ కాంబినేషన్‌కు తిరుగేలేదు. పూర్వం సామాన్య కుటుంబాల్లో వండుకోవడానికి ఏమీ లేకపోతే పప్పుచారు కాచి, ఉప్పు చేప వేయిస్తే ఇంటిల్లిపాదీ ఆరోజు భోజనం కార్యక్రమం పూర్తయిపోయేది. అయినా ఉప్పుచేప రుచికి, పప్పుచారుకి లంగరు కుదరడం వల్ల ఇప్పటికీ ఈ రెండూ కలిపి తినాలనే నానుడి స్థిరపడింది. నిజానికి మాంసాహార ప్రియులంతా ఉప్పుచేప తినరు. కానీ ఇటీవల కాలంలో ఉప్పుచేపకు క్రేజ్ అంతకంతకూ పెరుగుతోంది. హోటళ్లలో, వివాహ రిసెప్షన్లు, ఇతర ఫంక్షన్లలో ఉప్పుచేప కలిపి వండే వంటకాలను ప్రత్యేకంగా పెడుతున్నారు. ఉప్పుచేప వంటకాలు ప్రత్యేకమైన రుచిని కలిగి ఉండడంతో ఇవి తినేవాళ్లూ ఎక్కువగానే ఉంటున్నారు. ఈ కొత్త ట్రెండ్ ఎలా వున్నా ఉప్పుచేపలు అత్యధికంగా తయారుచేసే ప్రాంతం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఉప్పాడ కావడం గమనార్హం. సముద్రతీర ప్రాంతాల్లో మత్స్యకారులు ఈ ఉప్పు చేపల ఉత్పత్తితో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు సైతం డ్రైఫిష్ ఉత్పత్తులు ఎగుమతి అవుతుండడం విశేషం.



రుచి చూశారా..
ఉప్పు చేప, పప్పు చారు
మాంసాహార వంటల్లో
ఇదో ప్రత్యేకం
హోటళ్లలో, వేడుకల్లో
ఇప్పుడొక స్పెషల్ డిష్
ఉప్పాడలో భారీ స్థాయిలో
ఉప్పు చేపల తయారీ
ఇతర రాష్ట్రాలు, విదేశాలకు
సైతం ఎగుమతి
ఉపాధి పొందుతున్న
మత్స్యకార మహిళలు



కొత్తపల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామం మత్స్య సంపద ఉత్పత్తికి ప్రసిద్ధి. ఉప్పాడ తీర ప్రాంతాలకు చెందిన మత్స్యకార మహిళలు ఐదు దశాబ్దాలకు పైగా ఎండు చేపలను తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఎండు చేపల రవాణాతో ఇక్కడ లక్షల్లో వ్యాపారాలు సాగుతున్నాయి. సముద్రంలో వేటాడి ఒడ్డుకు తెచ్చిన చేపలను అమ్మగా మిగిలిన వాటిని ఉప్పు చేపలుగా తయారు చేస్తారు. వంజరం, కోనం, మాగ, సుదుములు, పండుగప్ప, సంధువా, గొరస, పసుపుపార, మొరాలు, కవళ్లు, నెత్తళ్లు... ఇలా పలు రకాల పచ్చి చేపలను మత్స్యకార మహిళలు రేవులో వేలంలో కొనుగోలు చేస్తారు. వాటిని రెండు పెడలుగా కోసి లోపల పేగులు, సెంకులు తదితర వ్యర్థాలు లేకుండా పూర్తిగా శుభ్రం చేస్తారు. వారం లేదా పదిహేను రోజుల పాటు ఉప్పు కుండీలో ఊరబెట్టిన చేపలను బయటకు తీసి సముద్రం ఒడ్డున ఎండబెడతారు. ఎండిన వంజరం, కోనం, పండుగప్ప చేపలను తట్టాలు అని పిలుస్తారు. ఉదాహరణకు బాగా ఎండిన వంజరం లేక కోనం తట్టాం ఒక్కో చేప రూ.600 నుంచి రూ.1,000 పలుకుతుంది. ఉప్పాడ జాంధానీ చీరల కొనుగోలుకు దూర ప్రాంతాల నుంచి వచ్చే పలువురు ఇక్కడ తయారుచేసే ఎండు చేపల తట్టాలను ఎంతో ఇష్టంగా కొనుగోలు చేస్తుంటారు. ఉప్పులో ఊరేసి ఎండిన చేపలను ముక్కలుగా చేసుకుని డబ్బాల్లో నిల్వ చేసుకుంటారు. ఇంట్లో ఎటువంటి కూర తయారు చేయని పరిస్థితుల్లో ఎండు చేప వేయించుకుని, పప్పుచారు కాసుకొని ఎండు చేప నంజుకు తింటే ఆ రుచే వేరంటారు చేప ప్రియులు. గతంలో సంవత్సరం పాటు ఎండు చేపలను తయారు చేస్తూ వేటకు వెళ్లే మత్స్యకారులకు మహిళలు చేదోడుగా సాయం అందించేవారు. గత ఏడాదిలో సంభవించిన వరుస తుఫాన్లు, అల్పపీడనాలతో మత్స్యకారుల జీవనోపాధికి ఆటంకం ఏర్పడింది.



తీర ప్రాంతాలకు చెందిన మత్స్యకార మహిళలు చేపలు విరివిగా దొరికే ప్రాంతాలకు వెళ్లి పచ్చి చేపలను కొనుగోలు చేస్తారు. వాటిని ఎండు చేపలుగా తయారుచేసిన అనంతరం ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. ఉప్పాడలో పూర్తి నాణ్యతతో తయారు చేసిన ఎండి చేపలకు ఇతర రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉంది. ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలైన సుబ్బంపేట, కొత్తపేట, రంగూన్‌పేట, సూరాడపేట, రామిశెట్టిపేట, మాయాపట్నం, అమీనబాద్, మూలపేట, పొన్నాడ, కోనపాపపేట, తొండంగి మండలాల్లోని పలు తీర ప్రాంత గ్రామాల్లో మత్స్యకార మహిళలు ఎండు చేపలను తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. వేట విరామంలో సుమారు 61 రోజుల పాటు ఎండు చేపల విక్రయం ద్వారానే కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. కేరళ, బెంగళూరు, కోల్‌కతా, చెన్నయ్ నగరాలకు లారీల ద్వారా ఉప్పాడ ఎండు చేపల ఎగుమతి జరుగుతోంది.

నెత్తళ్లు, మాగ చేపల్లో పోషక విలువలు

సముద్రంలో లభ్యమయ్యే నెత్తళ్లు, మాగ, వంజరం వంటి చేపల్లో మంచి పోషకాలు లభిస్తాయని పెద్దలు చెప్తున్నారు. పచ్చి, ఎండు నెత్తళ్లను బాలింతలకు పత్యంగా పెడతారు. మాగ, సుదుములు, కోనం తదితర పచ్చి చేపల్లో మెటాబాలిమ్ విలువలు మెండుగా ఉంటాయని వైద్యులు చెప్పడం గమనార్హం.

● ఉప్పాడ నుంచి విదేశాలకు ఎగుమతి

కొత్తపల్లి మండలంలోని తీర ప్రాంత గ్రామాల్లో అధికంగా తయారు చేసిన ఎండు చేపలను తాటాకు బుట్టల్లో ప్యాక్ చేసి ఇతర రాష్ట్రాలకు లారీల్లోను.... పండుగప్పలు, వంజరం లాంటి ఎండు చేపలను విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేయడం ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని కూడా ఆర్జిస్తున్నారు తీర ప్రాంత మత్స్యకారులు. ఉప్పాడ పరిసర, శివారు గ్రామాలకు చెందిన కేవలం నాలుగైదు కుటుంబాల మత్స్యకారులు నెలకు సుమారు 2 నుంచి 3టన్నుల ఎండు చేపలను తయారు చేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు.

ప్లాట్‌ఫారాలు నిర్మించాలి

ఉప్పు చేపలను తొట్టిలోంచి తీసిన తర్వాత ప్లాట్‌ఫారాలపై ఎండిబెడితే మంచి నాణ్యత ఉంటుంది. సముద్రం ఒడ్డున ఇసుకలో బరకాలు వేసి ఆరబెట్టిన చేపలు అంతగా నాణ్యత ఉండదు. నాణ్యత కలిగిన ఎండు చేపలను తయారు చేసేందుకు, ప్రత్యేకంగా ఆరబెట్టేందుకు తీర ప్రాంత గ్రామాల్లో ప్లాట్‌ఫారాలు, ర్యాక్‌లు నిర్మించాలని మత్స్యకార మహిళలు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

డ్రైఫిష్‌తో స్పెషల్ డిష్!

ఎండు చేపలు, రొయ్యల వంటకాలపై పెరిగిన మక్కువ
ప్రత్యేక వంటకాలతో ఘుమఘుమలు



రావులపాలెం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఎండు చేపలు తినడం అందరికీ ఇష్టం ఉండదు. దీనికి వండేటప్పుడు వచ్చే వాసన కారణం కావొచ్చు. కానీ వండిన తర్వాత దీని రుచికి అలవాటు పడినవారు మాత్రం ఆహా అనకమానరు. ఇళ్లలో మాత్రమే ఎండుచేపలు, ఎండురొయ్యలతో ఏదైనా కలుపుతో వండుకునేవారు. ఇటీవలి కాలంలో సరికొత్త రుచుల వేటలో హోటళ్లలోను, వేడుకల్లోను ఎండు చేపలు, ఎండు రొయ్యలతో చేసిన వంటకాలను వేడివేడిగా వడ్డించేస్తున్నారు. ఎండు చేపలు ప్రత్యేక రుచిని కలిగి ఉండడంతో వీటిని తినేవాళ్ల సంఖ్య కూడా పెరుగుతోంది. సాధారణంగా చేపలు పేరు వినగానే ఘుమఘుమలాడే మసాలా వాసనతో వివిధ రకాల దినుసులతో తయారుచేసే చేపల పులుసు గుర్తుకొస్తుంది. కానీ ఇప్పుడు ఎండు చేపల వంటకాలపైనా మాంసాహారప్రియులు మక్కువ చూపడంతో వాటికి డిమాండు పెరిగింది. సీఫుడ్ వంటకాలపై ఆసక్తి ఉన్నవారంతా అందుబాటులో ఉండే ఈ డ్రైఫిష్‌లతో సరిపెట్టుకుంటున్నారు. దాంతో వాటి విక్రయ దుకాణాలు విరివిగా పెరుగుతున్నాయి. జాతీయ రహదారుల చెంతనే ఎండు చేపల దుకాణాలు వెలుస్తుండడంతో స్థానికులతో పాటు దూర ప్రాంతాలకు వెళ్లే వాహనచోదకులు ఆగి వాటిని కొనుగోలు చేస్తున్నారు. చిక్కుడు ఎండుచేప, మామిడికాయ ఎండుచేప, ఎండుచేప వంకాయ పులుసు, నెత్తళ్ల వంకాయ కోడిగుడ్డు, బీరకాయ నెత్తళ్లతోపాటు వివిధ రకాల కూరగాయల్లో ఎండుచేపలను విరివిగా వినియోగించి పసందైన కూరలు వండి వడ్డిస్తున్నారు. ఒకప్పుడు సముద్ర తీర ప్రాంత గ్రామ మార్కెట్లలో మాత్రమే లభ్యమయ్యే ఎండుచేపలు ప్రస్తుతం ప్రతి ప్రాంతంలోనూ అందుబాటులోకి రావడంతో వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు.

పోషకాలూ ఉన్నాయ్..

ఎండు చేపలు తినడం వల్ల విటమిన్-డి, అయోడిన్, ఖనిజాలు, ప్రొటీన్లు, యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, తదితర పోషకాలు శరీరానికి పుష్కలంగా అందుతాయని మాంసాహార ప్రియులు చెప్తున్నారు. పచ్చి నెత్తళ్లు కానీ, ఎండు నెత్తళ్లను బాలింతలకు పత్యంగా పెడతారు. పండుగొప్ప, వంజరం, మాఘ, నెత్తళ్లు, కొయ్యింకలు, సందువా, కట్టిపరిగెలు, శాకరొయ్యి, రొయ్యిపొట్టు, పప్పురొయ్యలు, సావిడాయలు, కూన చేపలు, కానగంత, గొరసలు, కోనాం చేపలు, శంకు రొయ్యలు, జల్లితట్టువాలు, రామలు, ఇసుక దొందులు, చీరమేను, తెల్లరొయ్యలు, బల్లపరగులు, చప్పిడి సావిడాయిలు, కొరివాపరిగెలతోపాటు పలు రకాల ఎండు చేపలు దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయి. వీటిని దుకాణదారులు కాకినాడ, విశాఖపట్నం, పండి, పొర, నాగాయలంక, అంతర్వేది, బందరు, నర్సాపురం, ఉప్పాడ తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి తెచ్చి విక్రయిస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండల పరిధిలోని గౌతమి వంతెన వద్ద నుంచి వశిష వంతెన వరకు విస్తరించి ఉన్న జాతీయ రహదారి పొడవునా సుమారు 12కుపైగా దుకాణాలు ఉన్నాయంటే వీటికి డిమాండ్ ఎంత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు.

ఎండు చేపలకు డిమాండు

ఎండుచేపల కొనుగోలుదారులు పెరగడంతో వాటికి డిమాండ్ పెరిగింది. 30కుపైగా రకాలతో ఎండుచేపల దుకాణం ఏర్పాటు చేసుకున్నాను. నిత్యం స్థానికులతో పాటు వాహనాల్లో దూర ప్రాంతాలకు వెళ్లే వారు ఆగి వీటిని కొనుగోలు చేస్తున్నారు. మాంసాహారప్రియుల ఆహార అలవాట్లకు అనుగుణంగా ఇతర ప్రాంతాల నుంచి ఎండు చేపలను తీసుకొచ్చి విక్రయాలు సాగిస్తున్నాం.

కుసుమే రాంబాబు (ఏసు)
ఎండు చేపల వ్యాపారి, గోపాలపురం



రావులపాలెం మండలం గోపాలపురంలో హైవే పక్కన ఎండు చేపలు విక్రయిస్తున్న రాంబాబు

హనుమంత వాహనంపై నరసన్న విహారం

వైభవంగా కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

కోరుకొండ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా 3వ రోజు బుధవారం కోరుకొండ తీర్థం చూసేందుకు భక్తులు పోటెత్తారు. వేలాదిగా భక్తులు కొండ పైన, దిగువన నరసింహస్వామిని దర్శించుకున్నారు. వారందరికీ దేవస్థానం అర్చకులు సర్వదర్శనం కల్పించారు.

నరసింహుడి సదస్యం

నరసన్న కల్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ఆలయ ముఖ మండపంలో అన్నవరం దేవస్థానం వేద పండితులు, ఉభయ వేదాంత పండితులు సమక్షంలో అర్చకులు సదస్యం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదిక ఆశీనులను చేశారు. అనంతరం కొందరు పండితులు అమ్మవారి వంశ గొప్పతనాన్ని, మరి కొందరు నరసింహస్వామి వంశ గొప్పతనాన్ని వివరించారు. మంగళాశాసనం చేశారు. కార్యక్రమంలో ఉభయ వేదాంత పండితులు పరాసర లక్ష్మీనరసింహ భట్టర్, పరాసర రంగరాజ భట్టర్, పరాసర రఘునాథ భట్టర్, ఈవో వీర్ల సుబ్బారావు, ఉత్సవాల ముఖ్య అధికారి చంద్రశేఖర్, ఇతర అధికారులు వాసు, రాంజీ, సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ, కటకం అన్నపూర్ణ, బది రెడ్డి దొర, కూటమి నాయకులు పాల్గొన్నారు.



హనుమంత వాహనంపై నరసింహస్వామి గ్రామోత్సవ దృశ్యం

నేటి కార్యక్రమాలు

- ఉదయం కొండ పైన, దిగువన నరసన్న ఆరాధన, సర్వ దర్శనం, సేవాకాలం
- రాత్రి 7.30గంటలకు రంగనాథ స్వామి ఆలయంలో కల్యాణం, కళావేదికపై కూచిపూడి నృత్యం
- 8గంటలకు గజవాహనంపై నరసింహ స్వామి గ్రామోత్సవం
- ధర్మసత్రంలో భక్తులకు ఉదయం, సాయంత్రం అన్నదానం
- రంగనాథస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం, సాయంత్రం పండిత సభలు

ఆంజనేయ వాహనంపై గ్రామోత్సవం

నరసన్న కల్యాణోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి 9గంటలకు ఆంజనేయ వాహనంపై నరసింహస్వామి గ్రామోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి సదస్యం అనంతరం అర్చకులు స్వామివారిని ప్రత్యేక పల్లకిలో ఆశీనులను చేసి వేదమంత్రాలతో తోడ్కొని వచ్చి ఆంజనేయ వాహనంపై ఉంచారు. అనంతరం ప్రత్యేక పూజలు, మంగళహారతులు, నివేదనలు అందించారు. తదుపరి మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చరణల మధ్య గ్రామోత్సవం వైభవంగా జరిగింది. అలాగే స్వామివారి కళావేదికపై కూచిపూడి నృత్యప్రదర్శన నిర్వహించారు. శ్రీ రంగరాజస్వామి ఆలయ ప్రాంగణంలో విశిష్ట అద్వైత పండిత సభలు జరిగాయి.



నరసింహుడికి సదస్యం నిర్వహిస్తున్న పండితులు

భద్రతపై అలసత్వాన్ని సహించం: రైల్వే జీఎం

- రాజమహేంద్రవరం, సామర్లకోట, కాకినాడ స్టేషన్లను తనిఖీ చేసిన ఉన్నతాధికారి
- అమృత్ భారత్ పథకంలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఆరా
- అధికారులు, సిబ్బందికి సూచనలు



ట్రాలీపై వెళ్తూ రోడ్‌కంరైలు బ్రిడ్జిని పరిశీలిస్తున్న జీఎం

రాజమహేంద్రవరం/సామర్లకోట/కాకినాడ, మార్చి 12(ఆంధ్రజ్యోతి): భద్రతా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ చిన్న అలసత్వానికి కూడా వీల్లేదని, ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ స్థానిక అధికారులకు స్పష్టం చేశారు. విజయవాడ డివిజన్‌లో భద్రతా తనిఖీల్లో భాగంగా ఆయన, ఉన్నతాధికారుల బృందంతో కలిసి రాజమండ్రి, సామర్లకోట, కాకినాడ రైల్వే స్టేషన్లను తనిఖీ చేశారు. బుధవారం ప్రత్యేక రైలులో రాజమండ్రి రైల్వేస్టేషన్‌కి చేరుకుని అమృత్ భారత్ పథకంలో రూ.273 కోట్లతో చేపట్టనున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తూర్పు రైల్వేస్టేషను ప్రాంగణం, ప్రస్తుతం ఉన్న భవనాలను పరిశీలించారు. ప్లాన్ ప్రకారం అక్కడ నిర్మించే భవనాలు, రోడ్డు వెడల్పు, ప్రయాణి కుల సదుపాయాలు, ట్రాక్ తదితర మార్పులపై విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్ జీఎంకు వివరించారు. తర్వాత పశ్చిమ వైపు ప్రాంగణానికి చేరుకొని అక్కడ ఏమేమి మార్పు రాబోతున్నాయో తెలుసుకున్నారు. ప్రయాణికుల సదుపాయాలు, సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని చూశారు. క్రూలాబీ చేరుకొని భద్రతా పరమైన అంశాలపై అక్కడి సిబ్బందికి కౌన్సెలింగ్ చేశారు. రైల్వే స్టేషను అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రాధాన్యాలపై పలువురు ప్రజా ప్రతినిధులు ఆయనకు వినతిపత్రాలు సమర్పించారు. ఆపై ప్రత్యేక రైలులో వెళ్లి రోడ్ కం రైలు బ్రిడ్జి వద్ద ఆగారు. అక్కడి నుంచి సుమారు 3 కిలోమీటర్ల మేర ట్రాలీపై వెళుతూ బ్రిడ్జిని, ట్రాక్ పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు.

అలాగే రైల్వే జీఎం సామర్లకోట చేరుకుని రైల్వేస్టేషన్లో రూ.25.37 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వివిధ అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ప్లాట్‌ఫాం 1,2,3లలో జరుగుతున్న పనులను పరిశీలించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతా చర్యల్లో భాగంగా సిగ్నలింగ్ వ్యవస్థలో పనిచేస్తున్న వివిధ హోదాల అధికారులను, సిబ్బందిని జీఎం ప్రశ్నించారు. అంతకుముందు సామర్లకోట చేరుకున్న జీఎంకు స్థానిక రైల్వే సూపరింటెండెంట్ ఎం.రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించారు.

అలాగే జీఎం అరుణ్‌కుమార్ జైన్ కాకినాడలోని టౌన్, పోర్టు రైల్వే స్టేషన్లకు చేరుకుని రెస్ట్ రూమ్‌లు, రన్నింగ్ రూమ్‌లు ప్లాట్‌ఫాంలను పరిశీలించారు. అమృత్ భారత్ పథకంలో జరుగుతోన్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే ట్రాక్‌లైన్ పనులు పరిశీలించి, త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోర్టు స్టేషన్లో రన్నింగ్ రూమ్ ఎదుట మొక్క నాటారు.



కాకినాడ టౌన్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న రైల్వే జీఎం

ప్రేమను పంచండి... ద్వేషించవద్దు

తాటిపర్తిలో సందేశాత్మకంగా నాటక పోటీలు



భౌ..భౌ..భౌ నాటకంలో ఓ సన్నివేశ దృశ్యం

గొల్లప్రోలు రూరల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కని పెంచిన పిల్లలు ప్రేమలో పడగానే ద్వేషించవద్దు. శత్రువులుగా చూసి వారిపై తీసుకునే చర్యలు జీవితంలో మాయలేని మచ్చగా మిగిలిపోతాయి. అదే సమయంలో కని పెంచిన తల్లిదండ్రులను విస్మరించి ప్రేమలో పడి వారికి తెలియకుండా వివాహం చేసుకోవడం సరైన పద్ధతి కాదంటూ సందేశాన్ని ఇస్తూ భౌ..భౌ..భౌ నాటకం సాగింది. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలోని అప ర్ణా కళా తోరణం బత్తుల మురళీకృష్ణ కళా వేదికపై అపర్ణా నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉభయ తెలుగు రాష్ట్రాల నాటకాల పోటీల్లో నాలుగో రోజున రాజమహేంద్రవరం కందుకూరి వీరేశలింగం కళాక్షేత్రం కళాకారులు ప్రదర్శించిన ఈ నాటకం అందరినీ ఆలోచింపజేసింది. కుమార్తె తక్కువ కులం వాడిని ప్రేమించిందని ఆమెను చంపిన తల్లిదండ్రుల తీరుని తప్పుపడుతూ మనుషుల కంటే కుక్క తదితర జంతువులే ఎక్కువ ప్రేమాభిమానాలు కలిగి ఉంటాయని వివరించారు.

వైసీపీ విమర్శలను ధీటుగా ఎదుర్కొంటా: సోము



సోము వీర్రాజుకు గజమాల వేస్తున్న పార్టీ నాయకులు

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకులు ప్రభుత్వంపై అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని, వారి విమర్శలను శాసనమండలిలో కూటమి సభ్యుడిగా ధీటుగా ఎదుర్కొంటామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు అన్నారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నామినేషన్ వేసి బుధవారం సాయంత్రం రాజమహేంద్రవరం వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఆయన కార్యాలయం వద్ద ఘనస్వాగతం పలికాయి. ఈ సందర్భంగా సోము మీడియాతో మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు ఇప్పటికే ఎంపీ పురంధేశ్వరి రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశారని, సాంస్కృతికశాఖ మంత్రి దృష్టికి అన్ని విషయాలను తీసుకెళ్లారన్నారు. గోదావరి జలాల ప్రక్షాళన కూడా మొదలవుతుందని, వచ్చే ఐదేళ్లలో దీనిపై ఖర్చు చేసేందుకు కేంద్రం రూ.400 కోట్లు కేటాయించిందని సోము పేర్కొన్నారు. కార్యక్రమలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రేలంగి శ్రీదేవి, బొమ్ముల దత్తు, అడబాల రామకృష్ణ, హారిక, వీరాంజనేయులు పాల్గొన్నారు.

పాదగయలో ఎమ్మెల్యేల పూజలు



పాదగయ క్షేత్రాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

పిఠాపురం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని పాదగయ క్షేత్రాన్ని పలువురు ఎమ్మెల్యేలు బుధవారం సాయంత్రం సందర్శించారు. ప్రభుత్వ విప్‌లైన తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీని వాస్, నరసాపురం ఎమ్మెల్యే బొ మ్మిడి నాయకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, హోటల్స్ 'ఎన్' గ్రూపు అధినేత నారా శేషు పాదగయలోని కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహితికా అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. వారికి వేద పండితులు క్షేత్రప్రాశస్త్యం వివరించి ఆశీర్వచనాలు ఇచ్చారు. ఎమ్మెల్యేలను ఈవో కేజే శ్రీనివాస్ శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు అందజేశారు.



మంచు కురిసే వేళలో..



యానాంలో పంట పొలాలపై పొగ మంచు





మండపేట, అనపర్తిలో మంచు దృశ్యాలు

అమ్మమ్మను ఇంటి వద్ద దింపి వస్తుండగా...

అన్నదమ్ముల మృతి



సాంబశివ (ఫైల్‌ఫొటో)



వీరేంద్ర (ఫైల్‌ఫొటో)

గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మరణం

ఐ.పోలవరం మండలం బాలయోగి బ్రిడ్జిపై ఘటన

ఐ.పోలవరం/ముమ్మిడివరం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): తమ ఇంట్లో జరిగే శుభకార్యానికి వచ్చిన అమ్మమ్మను తిరిగి వాళ్లింటి దగ్గర దింపేందుకు మోటారుసైకిల్‌పై వెళ్లిన అన్నదమ్ములు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం బాలయోగి బ్రిడ్జిపై మంగళవారం రాత్రి ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. ఐ.పోలవరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్లరేవు మండలం సుంకరపాలెనికి చెందిన ఎల్లా వీరేంద్ర(17), ముమ్మిడివరం మండలం కొత్తలంక గ్రామానికి చెందిన వేమవరపు సాంబశివ (14) వరుసకు అన్నదమ్ములు అవుతారు. వీరేంద్ర కొత్తలంకలో బంధువుల ఇంటి వద్ద ఉంటున్నాడు. వారిద్దరు వీరేంద్ర అమ్మమ్మను సుంకరపాలెంలో దింపి బైక్‌పై తిరిగి వస్తుండగా యానాం బ్రిడ్జిపై గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఇద్దరికి తలపై బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బుధవారం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఐ.పోలవరం ఎస్‌ఐ ఆర్.మల్లిఖార్జునరెడ్డి తెలిపారు. వేమవరపు ఏసురాజు-గంగాభవానీ దంపతుల చిన్న కుమారుడు సాంబశివ 9వ తరగతి చదువుతున్నాడు. మోటారుసైకిల్‌పై సాంబశివ, వీరేంద్ర అమ్మమ్మను దింపి తిరిగి వస్తుండగా మృత్యువాతకు గురవ్వడంతో తల్లిదండ్రులు రోధిస్తున్నారు.

సుంకరపాలెంలో విషాదచాయలు

తాళ్లరేవు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఐ.పోలవరం మండలం బాలయోగి బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదంలో కాకినాడ జిల్లా సుంకరపాలెం యువకుడు ఎల్లా వీరేంద్ర మృతిచెందడంతో ఆ గ్రామంలో విషాదచాయలు అలము కున్నాయి. వీరేంద్ర మినీ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తుండగా తండ్రి సూరిబాబు తాపీమేస్త్రి, తల్లి రాముడు గృహిణి, చెల్లి సిరి 9వ తరగతి చదువుతుంది.

హింసాత్మక దాడికి పాల్పడిన నలుగురి అరెస్ట్



కాకినాడ రూరల్: పోలీసులతో నిందితులు

కాకినాడ రూరల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): హింసాత్మక దాడికి పాల్పడిన నలుగురు నిందితులను సర్పవరం సీఐ బి.పెద్దిరాజు ఆధ్వర్యంలో అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ పి.శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. కాకినాడ జిల్లా కాకినాడ గొడారిగుంటలోని వినాయక వైన్‌షాప్ వద్ద ఇద్దరు వ్యక్తులు మద్యం తాగేందుకు వచ్చి చిన్న విషయంపై గొడవపడిన సంఘటన హింసాత్మకంగా మారింది. అయితే ఉద్దేశ్యపూర్వకంగానే నిందితులు బీర్‌బాటిళ్లతో దాడి చేసి తీవ్రమైన గాయాలు చేశారన్నారు. దీంతో అదే ప్రాంతానికి చెందిన నిందితులు సీకోటి రాజు, పెయ్యల ప్రసాద్, సీకోటి ప్రసాద్, కలాడి అర్జునరావులపై హత్యాయత్నం కేసు నమోదు చేశామన్నారు. కేసుపై విచారణ కొనసాగుతోందని, చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని వారిని కస్టడీకి తరలించినట్టు ఎస్‌ఐ పేర్కొన్నారు.

పేలుడు పదార్థాలతో దాడికి పాల్పడిన ముగ్గురి అరెస్టు

ద్రాక్షారామ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా ద్రాక్షారామలో పేలుడు పదార్థాలతో దాడికి పాల్పడిన కేసులో ఇద్దరు మైనర్లతో సహా మరో వ్యక్తిని బుధవారం ద్రాక్షారామ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వెలంపాలెం రైల్వే క్రాసింగ్‌గేటు వద్ద పోతురాజు వినీల్‌కుమార్ మరో ఇద్దరు మైనర్లను ఎస్‌ఐ ఎం.లక్ష్మణ్ అరెస్టు చేశారు. మైనర్లను రాజమహేంద్రవరం జువైనల్ కోర్టుకు తరలించారు. వినీల్‌కుమార్‌ను రామచంద్రపురం కోర్టులో హాజరుపరిచినట్టు తెలిపారు.

కాకినాడలో పేలుడు ఘటనలో

తీవ్ర గాయాలైన వ్యక్తి మృతి



మద్దిలేటి (ఫైల్‌ఫొటో)

కాకినాడ క్రైం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో ఈ నెల 3న జరిగిన పేలుడు ఘటనలో తీవ్ర గాయాలపాలైన వ్యక్తి కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి. కాకినాడ డైరీఫారం సెంటర్‌కు చెందిన గజ్జిల మద్దిలేటి (38) వార్ఫ్ రోడ్డు సమీపంలోని కమర్షియల్ రోడ్డులో ఉన్న జై బాలాజీ ట్రాన్స్‌పోర్ట్‌లో జట్టు కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 3న విధుల్లో భాగంగా హైదరాబాద్ నుంచి వచ్చిన లారీలోని పార్శిల్ దింపుతున్నారు. అందులో ఒకటి ఉల్లిపాయ (గోడ) బాంబుల పార్శిల్ కావడంతో ఒక్కసారిగా పెద్ద శబ్ధంతో విస్ఫోటనం జరిగి మద్దిలేటితో పాటు మరో నలుగురు హమాలీలు గాయాలపాలయ్యారు. పార్శిల్ దింపుతున్న మద్దిలేటికి శరీరం 50 శాతం కాలిపోయింది. కాకినాడ జీజీహెచ్‌లోని బర్న్స్ వార్డులో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతిచెందాడు. కాకినాడ వన్‌టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో

మండపేట యువకుడి మృతి

మండపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట పట్టణం కొండపల్లి వారి వీధికి చెందిన పి.జితేంద్ర (33) మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కటుంబసభ్యులు వివరాల ప్రకారం... జితేంద్ర బతుకుతెరువు కోసం మహారాష్ట్రకు వెళ్లి అక్కడ ఫైనాన్స్ సంస్థలో పనిచేస్తున్నాడు. ఈనెల7న ఫైనాన్స్ పని మీద ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఉద్గావ్‌లో హల్నీ రహదారిపై గుడ్స్ వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. అక్కడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. జితేంద్ర మృతితో మండపేటలో విషాదచాయలు అలముకున్నాయి. మృతదేహాన్ని అక్కడ నుంచి అంబులెన్స్‌లో తీసుకొచ్చి మండపేటలో అంత్యక్రియలు చేశారు.

రావులపాలెంలో కంటిపూడి షోరూమ్ ప్రారంభం

రావులపాలెం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా రావులపాలెంలో కంటిపూడి అధికృత డీలర్ నూతన శాటిలైట్ డీలర్‌షిప్‌ను బుధవారం ప్రారంభించారు. సంస్థ రీజనల్ మేనేజర్ శివరామకృష్ణ కంటిపూడి గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ కటంమనేని వినయ్‌బాబు ప్రారంభించి మాట్లాడుతూ వినియోగదారులు మెరుగైన సేవలందించేందుకు అత్యాధునిక ఆటోమెటిక్ పరికరాలు కలిగిన వర్క్‌షాపును రూపొందించామన్నారు. కంటిపూడి గ్రూప్ ఛైర్మన్ కంటిపూడి సర్వరాయుడు, ఎం.జగన్, సీహెచ్.సత్యనారాయణమూర్తి, కె.మన్మోహన రావు, సేల్స్ ఆర్ఎం శివరామకృష్ణ, జీఎం రాజారావు, బ్రాంచ్ మేనేజర్ వంశీ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

అన్నవరం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానంలో సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి బుధవారం రాజమహేంద్రవరానికి చెందిన ఎం.రామాంజనేయులు రూ.1,00,116 విరాళాన్ని ఆలయ పీఆర్వో కృష్ణారావుకు అందించారు. దాతను అభినందించి, వారికి స్వామివారి ప్రత్యేకదర్శనం కల్పించి ప్రసాదం అందించారు. సత్యదేవుడి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా బుధవారం మూలవరులకు జన్మనక్షత్ర పూజలు, పంచామృతాభిషేకం నిర్వహించారు. పూర్ణాహుతి గావించారు.



పీఆర్వో కృష్ణారావుకు విరాళం అందజేస్తున్న దాత

రేపు జనసేన ఆవిర్భావ సభ సందర్భంగా..

216 హైవేపై ట్రాఫిక్ మళ్లింపు



పిఠాపురం మండలం చిత్రాడలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు మనోహర్, దుర్గేష్

పిఠాపురం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడ శివారులో ఎస్‌బీ వెంచర్స్ ఆవరణలో ఈనెల 14న జరిగే జనసేన ఆవిర్భావ సభను దృష్టిలో ఉంచు కుని శుక్రవారం కాకినాడ-కత్తిపూడి మధ్య గల 216వ జాతీయరహదారిపై ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. ఆ రోజు ఉదయం 11 నుంచి రాత్రి 11గంటల వరకూ కార్యక్రమాలు జరగనుండటం, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తదితరులు హాజరవుతున్న నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా ఆ రోజు ట్రాఫిక్ మళ్లింపు చేపడుతున్నట్టు కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ బుధవారం తెలిపారు. సభ వద్ద ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశాలను జిల్లా కలెక్టర్ సగిలి షాన్‌మోహన్, మంత్రులతో కలిసి పరిశీలించిన అనంతరం ఈ విషయాన్ని తెలిపారు.

సభకు వచ్చేవారికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

మంత్రులు మనోహర్, దుర్గేష్

జనసేన ఆవిర్భావ సభకు వచ్చేవారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పిఠాపురం మండలం చిత్రాడ శివారు ఎస్‌బీ వెంచర్స్ ఆవరణలో 14న జనసేన ఆవిర్భావ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సగిలి షాన్మోహన్, ఎస్పీ బిందుమాధవ్‌లతో కలిసి వారు బుధవారం రాత్రి పరిశీలించారు. హెలిప్యాడ్, ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లుపై ఆరా తీశారు. సభకు వచ్చేవారు నేరుగా సభా ప్రాంగణంలోని వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. వారి వెంట కాకినాడ ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్, ట్రైనీ ఏఎస్పీ సుస్మిత, జనసేన నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.



వాహనాల మళ్లింపు మార్గాల మ్యాప్‌లు

ట్రాఫిక్ మళ్లింపు ఇలా...

కాకినాడ, కోనసీమ జిల్లాలు నుంచి విశాఖపట్టణం(వయా కత్తిపూడి) వెళ్లే వాహనాలు కాకినాడ-ఇంద్రపాలెం వంతెన, కెనాల్ రోడ్డు, సామర్లకోట, కిర్లంపూడి, ప్రత్తిపాడు మీదుగా ఎన్‌హెచ్-16కి మళ్లిస్తారు

విశాఖపట్టణం నుంచి కాకినాడ, కోనసీమ జిల్లాలుకు వచ్చే వాహనాలు కత్తిపూడి నుంచి ప్రత్తిపాడు, కిర్లంపూడి, సామర్లకోట, కాకినాడ(కెనాల్‌రోడ్డు)మీదుగా మళ్లిస్తారు.

విశాఖపట్టణం-చెన్నై మధ్య కాకినాడ జిల్లా మీదుగా ఎన్‌హెచ్-16పై ప్రయాణించే వాహనాలు యధావిధిగా వెళ్లవచ్చు

వాహనాల పార్కింగ్‌కు 9 ప్రదేశాలు

వివిధ ప్రాంతాల నుంచి సభకు తరలివచ్చేవారి వాహనాల పార్కింగ్ కోసం చిత్రాడ పరిసర ప్రాంతాల్లో 9ప్రాంతాలను గుర్తించారు. కాకినాడ వైపు అయిదు, పిఠాపురం వైపు నాలుగు పార్కింగ్ ప్లేసులు ఏర్పాటు చేశారు.

పార్కింగ్ స్థలాలకు ఇలా వెళ్లాలి

పార్కింగ్ ప్రదేశాలు 1(ఏ,బీ,సీ,డీ,ఈ)లకు గుంటూరు జిల్లా, తెనాలి, కృష్ణా, పశ్చిమగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ తదితర జిల్లాల నుంచి వచ్చే వాహనాలు ఉప్పలంక బైపాస్, చీడిగ, ఇంద్రపాలెం, కెనాల్‌రోడ్డు, సామర్లకోట, 3 లైట్ల జంక్షన్, ముత్తా గోపాలకృష్ణ ఆర్వోబీ, సర్పవరం, అచ్చంపేట జంక్షన్ మీదుగా చిత్రాడ సభాస్థలానికి చేరుకోవాలి.

పార్కింగ్ ప్రదేశాలు 2(ఏబీసీడీ)లకు ఉత్తర కోస్తా జిల్లాలు విశాఖ, అనకాపల్లి, ఏఎస్ఆర్ తదితర జిల్లాల నుంచి కత్తిపూడి, పిఠాపురం మీదుగా సభా ప్రాంగణానికి చేరుకోవాలి.

తూర్పుగోదావరి జిల్లా, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల నుంచి వాహనాలు ఏడీబీ రోడ్డు, రాజానగరం, రంగంపేట, సామర్లకోట, పిఠాపురం మీదుగా సభా ప్రాంగణానికి చేరుకోవాలి.

ఏలూరులో లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- 12 మందికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రుల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావాసులు



లారీని ఢీకొన్న బస్సు

ఏలూరు క్రైం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా కేంద్రం ఏలూరు సమీపంలో బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగి 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. కాకినాడ నుంచి గుంటూరుకు మంగళవారం అర్ధరాత్రి ఆర్టీసీ బస్సు బయలుదేరింది. బుధవారం తెల్లవారు జామున 4.30 గంటల ప్రాంతంలో ఏలూరు మెయిన్ బైపాస్ రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఆయిల్ డబ్బాల లారీని వెనుక నుంచి బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో 12 మందికి గాయాలయ్యాయి. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ముగ్గురికి పళ్లు ఊడిపోయాయి. ప్రమాద సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు ఏలూరు 108 అంబులెన్సు సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు ఇట్టి సత్యసాయి (కాకినాడ), కర్రి హారిక (రావుల పాలెం), వెల్ల రాజు (మాచవరం), కడియం రామశివుడు (కాకినాడ), కొర్ల సుబ్రహ్మణ్యం (కాకినాడ), కొత్తల వెంకట లక్ష్మి(రామచంద్రపురం), కఠారి శిరీష్ (కాకినాడ), ఆరేపల్లి సాయిదుర్గ ప్రసాద్ (తణుకు), వడిత దత్తు నాయక్ (మాచర్ల), జిగిలింగ పవన్‌కుమార్ (కాకినాడ), ఆకుల శేషు (కడియపులంక), రూపేంద్ర గాంధీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, త్రీటౌన్ సీఐ వి.కోటేశ్వరరావు, ఎస్‌ఐ రాంబాబు పరామర్శించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లారీలోని 2 ఆయిల్ డబ్బాలు పగిలిపోవడంతో ఆ ప్రాంతమంతా ఆయిల్ పడిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. క్రేన్లతో లారీ, బస్సును రోడ్డు పక్కకు తీయించి వాహనాల రాకపో కలకు అంతరాయంలేకుండా చర్యలు తీసుకున్నారు.

బాధితులకు సాయం అందించే ప్రయత్నం

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కాకినాడ ఆర్టీసీ డిపో నుంచి మంగళవారం రాత్రి 12:55కి గుంటూరు బయలుదేరిన సూపర్‌లగ్జరీ బస్ ఏలూరు సమీపంలో ప్రమాదానికి గురైంది. ఈ బస్సులో మొత్తం 26మంది ప్రయాణిస్తున్నారు. వారిలో 12మందికి తీవ్ర గాయాలు కాగా ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారికి ఆర్టీసీ అధికారులు చికిత్స నిమిత్తం రూ.5వేలు ఇవ్వడానికి ప్రయత్నించినా కొంతమంది తిరస్కరించి అవసరంలేదని చెప్పి వెళ్లిపోయినట్టు కాకినాడ ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు.

గొల్లపాలెంలో సల్ఫర్ గ్యాస్ లీక్

తొమ్మిది మందికి అస్వస్థత



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

మలికిపురం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం గొల్లపాలెం పంచాయతీ కేశనపల్లి జీజీఎస్‌లో గ్యాస్ లీక్‌తో ప్రజలు ఆందోళన చెందారు. ప్రతీ రెండు సంవత్సరాలకొకసారి పైపులైన్లను శుభ్రపరిచే ప్రక్రియలో భాగంగా బుధవారం మధ్యాహ్నం నైట్రోజన్ యాసిడ్, అమ్మోనియా, సల్ఫర్ వాయువులతో శుద్ధి చేస్తుండగా పైపులైన్ పిన్ వాల్వ్ లీకవడంతో గ్యాస్ లీకేజీ ప్రభావం పరిసరాలపై పడింది. కొంత మందికి శ్వాస ఆడకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. ఈ ప్రక్రియలో ఎ.పవన్, ఫణీంద్ర, శ్రీనివాస్, ప్రదీప్, రమేష్‌కుమార్ అస్వస్థకు గురి కాగా పవన్‌ను మెరుగైన చికిత్స కోసం భీమవరం తరలించారు. సల్ఫర్ వాయువు బయటకు వ్యాపించడంతో సరీన్, తిరుమల వెంకటలక్ష్మి అనే ఇద్దరు అస్వస్థతకు గురయ్యారు. వారికి స్థానిక వైద్య సిబ్బంది వైద్యసేవలు అందించారు. సంఘటనా స్థలానికి ఆర్డీవో కె.మాధవి హుటాహుటిన వచ్చారు. ఓఎన్జీసీ అధికారులతో ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పిన్‌వాల్వ్‌ను లీకేజీని 15 నిమిషాల్లో అదుపు చేసినప్పటికీ ఆ ప్రభావం 2 గంటలసేపు ఉంటుందని అధికారులు తెలిపారు. బాధితులను ఆర్డీవో పరామర్శించారు. వారి వెంట రాజోలు సీఐ నరేష్‌కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్‌లు ఉన్నారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

అప్పులు తీర్చలేక గడ్డి మందు తాగి

కౌలు రైతు ఆత్మహత్య



వెంకటేశ్వరరావు (ఫైల్‌ఫొటో)

తాళ్లరేవు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పి.మల్లవరం పంచాయతీ పత్తిగొంది గ్రామానికి చెందిన కౌలు రైతు పెచ్చేటి వెంకటేశ్వరరావు(45) అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల వివరాల ప్రకారం.. వెంకటేశ్వరరావు తన సొంతభూమితో పాటుగా మరికొంత కౌలు పొలం సాగుచేస్తూ పంట నష్టం రావడంతో అప్పుల పాలయ్యాడు. అప్పులు తీరక కొంతకాలం వ్యవసాయం వది లేసి జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు పనికివెళ్లాడు. ప్రస్తుతం కాకినాడలో కూలిపని చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం యానాం బీచ్‌కు వెళ్లి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న వెంకటేశ్వరరావును యానాం పోలీసుల సాయంతో కాకినాడలో ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. మృతదేహానికి యానాంలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడికి భార్య నాగలక్ష్మి, కుమార్తెలు శ్రీదేవి, జ్యోతిశ్రీలు ఉన్నారు. ఈ సంఘటనతో పత్తిగొందిలో విషాదచాయలు అలముకున్నాయి.

ఉమ్మడి జిల్లా పరిషత్ రూ.886 కోట్ల

బడ్జెట్‌కు ప్రభుత్వ ఆమోదం

పంచాయతీరాజ్ శాఖ నుంచి ఉత్తర్వులు

రంపచోడవరం/కాకినాడ సిటీ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 13 ఉమ్మడి జిల్లా పరిషత్‌లకు సంబంధించి ఆయా జిల్లా పరిషత్‌ల నుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ 2024-25 బడ్జెట్ అంచనాలను రూ.886 కోట్ల మేరకు ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ వివరాలిలా ఉన్నాయి. 2022-23లో వాస్తవ రాబడి రూ.44.37 లక్షలు ఉండగా, వాస్తవ వ్యయం రూ.54.47 లక్షలుగా ఉంది. 20 23-24 సవరించిన అంచనాలైతే రాబడిగా రూ.883 కోట్లు కాగా, వ్యయాన్ని రూ.882 కోట్లుగా చూపారు. ఇక 2024-25 బడ్జెట్ అంచనాలకు సంబంధించి రాబడిని రూ.886 కోట్లుగా చూపితే, వ్యయాన్ని కూడా రూ.886 కోట్లుగా చూపి అంచనా ప్రతిపాదనలను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి ప్రభుత్వానికి పంపించగా పలు షరతులతో ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. జరిపిన వ్యయాలకు సంబంధించి కచ్చితమైన లెక్కలను ఆధారాలతో చూపాలని, బడ్జెట్‌లో ఎస్సీలకు, ఎస్టీలకు ఆయా జనాభా ప్రాతిపదికన కేటాయించాల్సిన నిధుల వ్యయానికి సంబంధించి స్పష్టమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. అంతే కాకుండా జిల్లా పరిషత్ స్థాయిలో ఐదేళ్ల వార్షిక ప్రణాళికలను జిల్లా ప్రణాళికా చట్టం ప్రకారం సిద్ధం చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

15న పి.గన్నవరంలో పవర్ లిఫ్టింగ్ పోటీలు



పోటీల ట్రోఫీలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పి.గన్నవరం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్ ఫిట్నెస్ జోన్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 15న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో యునైటెట్ ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి జిల్లాల పవర్ లిఫ్టింగ్ అండ్ బెంచ్‌ప్రెస్- 2025 పోటీలు జరగనున్నాయి. కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అండ్ ఎస్ఎస్ ఫిట్నెస్ జోన్ సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న ఈ పోటీల ట్రోఫీలను పోతవరంలో బుధవారం స్థానిక ఎస్‌ఐ బి.శివ కృష్ణ ఆవిష్కరించారు. ఈవెంట్ మేనేజిమెంట్ కంకిపాటి వెంకటేశ్వరావు మాట్లాడుతూ పోటీలకు అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. 3విభాగాల్లో మొత్తం 10 కేటగిరీల్లో మెన్ 53, 59, 66, 74, 83, 93 కేజీల మాస్టర్స్ విభాగం, మహిళలకు 63 లోపు, ఆపైన కేజీల్లో పోటీలు జరుగుతాయన్నారు. విజేతలకు నగదు పురస్కారాలతో పాటు మెరిట్ సర్టిఫికెట్, మెడల్, నేషనల్‌షీల్డ్‌లను అందిస్తామన్నారు. ఈవెంట్ ఆర్గనైజర్ కత్తుల శ్రీనివాసు, నల్లా పెద్దకాపు, చికిలే తరుణ్, తోలేటి వంశీకృష్ణ, బొరుసు రాజబాబు, నందుల సన్నీ,తోలేటి రాజా పాల్గొన్నారు.

10 కాసుల బంగారం, రూ.5 లక్షలు చోరీ

ఉండ్రాజవరం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో ఎవరూ లేని సమయంలో 10 కాసులు బంగారం, రూ.5లక్షలు నగదు దోచుకెళ్లారు. ఎస్‌ఐ జి.శ్రీనివాసరావు బుధవారం తెలిపిన వివరాలు ఇల్లా ఉన్నాయి. ఉండ్రాజవరంలోని నిమ్మతోటలో ఉంటున్న సీసాని చిరంజీవి, అతడి భార్య సీసాని విజయలక్ష్మి మంగళవారం ఉదయం ఇంటికి తాళాలు వేసి బయటకు వెళ్లారు. ఈ నెల 29న వారి కుమారుడు నరేష్ పెళ్లి సందర్భంగా రూ.5లక్షలు నగదు బీరువాలో దాచారు. అదేవిధంగా 10 కాసుల బంగారం బీరువాలో ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వెనుక గేటు నుంచి వచ్చి తలుపులు పగుల గొట్టి బెడ్‌రూమ్‌లోని బీరువా పగుల గొట్టి రూ.5లక్షలు నగదు, 10కాసులు బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. విజయలక్ష్మి ఇంటికి వచ్చి చూడగా తలుపులు తీసి ఉండటం, బెడ్‌రూమ్ బీరువాలో తెరిచి ఉండటంతో పోలీసులకు విజయలక్ష్మి పిర్యాదు చేసింది. సంఘటన స్థలాన్ని సీఐ తిలక్, ఎస్‌ఐ జి.శ్రీనివాసరావు పరిశీలించారు. క్లూస్‌టీమ్ వచ్చి వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు.

చోరీకి గురైన 53 సెల్‌ఫోన్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లతో డీఎస్పీ రఘువీర్, సీఐలు, ఎస్‌ఐలు

ద్రాక్షారామ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా రామచంద్రపురం సబ్‌డివిజన్ పరిధిలో చోరీకి గురైన సెల్‌ఫోన్లు రికవరీకి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి రూ.5 లక్షలు విలువైన 53 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ బి.రఘువీర్ తెలిపారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో వివిధ పోలీస్‌స్టేషన్లు పరిధిలో ఫిర్యాదుల ఆధారంగా దర్యాప్తు చేశామన్నారు. 53 సెల్‌ఫోన్లను యజమానులకు డీఎస్పీ అందజేశారు. సీఐలు ఎం.వెంకట నారాయణ, దొరరాజు, సురేష్, ఎస్‌ఐ సురేష్‌బాబు పాల్గొన్నారు.

మైనర్‌ను మోసగించిన వ్యక్తిపై పోక్సో కేసు

రాజవొమ్మంగి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): రాజవొమ్మంగికి చెందిన చిత్తారపు రాంబాబు అనే వ్యక్తి ఇంటర్మీడియట్ చదువుతున్న ఒక మైనర్‌కు ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. దీనిపై ఈనెల 11న మైనర్ తల్లి ఇచ్చిన మేరకు రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో బీఎన్ఎస్, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రాజవొమ్మంగి సీఐ ఎన్.సన్యాసినాయుడు తెలిపారు. ఎస్‌ఐ నరసింహమూర్తిపోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టాఫీస్‌లో నేడు ఆధార్‌కు ఫోన్ లింక్

మండపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పట్టణం లోని పోస్టాఫీస్‌లో గురువారం ఆధార్‌కు ఫోన్ లింకును నిర్వహిస్తున్నామని పోస్ట్‌మాస్టర్ సుబ్బారెడ్డి తెలిపారు. ఆధార్‌కార్డు, ఫోన్‌తో వస్తే వెంటనే లింక్ చేస్తామన్నారు. ఆంధ్రాబ్యాంకు వీధిలో వున్న తమ కార్యాలయంలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా గ్రామోత్సవం

మామిడికుదురు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మాకనపాలెంలో వేంచేసిఉన్న సత్యనారాయణస్వామి కల్యాణోత్సవంలో భాగంగా మూడో రోజు బుధవారం స్వామివారు గంధర్వ అశ్వవాహనంపై ఊరేగారు. ఉదయం పలువురు భక్త దంపతులు వ్రతమాచరించి అభిషేకాలు చేయించుకున్నారు.ఆలయం భక్తుల కోలాహలంతో కళకళ్లాడింది.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ

ముమ్మిడివరం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): గాడిలంకలో రూ.20లక్షలతో నిర్మించిన ఆలయంలో శ్రీసంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. బ్రహ్మశ్రీ బాదంపూడి ప్రసాదశర్మ బ్రహ్మత్వంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ యజమానులు పిండి లక్ష్మణమూర్తి-సరోజ, కొమ్మిరెడ్డి శ్రీనివాసరావు-సత్యవేణి, తాడి తరుణ్‌సుబ్రహ్మణ్యం, సాయిదుర్గ దంపతులతో ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది. గణపతి పూజ, మహాపూర్ణాహుతి వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాకుంభాభిషేకం నిర్వహించి గోదృష్టి, దివ్య దర్శనం, దీక్షా విరమణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు ప్రతిష్ఠాపనలో పాల్గొని పూజలు జరిపించారు. భారీ అన్నసమారాధన నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



గాడిలంకలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అమ్మవారికి నైవేద్యాల సమర్పణ

అంతర్వేది, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మోరి గ్రామంలో శ్రీమహాలక్ష్మమ్మ, కనకమహాలక్ష్మమ్మ వార్ల జాతర మహోత్సవాల్లో భాగంగా బుధవారం నైవేద్యాలను భక్తులు సమర్పించారు. మధ్యాహ్నం 3 గంటలకు మురళీకృష్ణ డీజే, డివోషనల్ కోలాటం భజనలు, రాత్రి, మెగా డ్యాన్స్‌షో నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. కేశవదాసుపాలెం చినకాల్లేరులో వెలసి ఉన్న శ్రీపెద్దింట్లమ్మవారి తీర్థ మహోత్సవాల్లో భాగంగా బుధవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని తీర్థ మహోత్సవ ప్రదేశాల్లో భోజనాలు చేశారు.



మహాలక్ష్మమ్మ, కనకమహాలక్ష్మమ్మవార్లు

పంట కాల్వలకు 9,850 క్యూసెక్కుల సాగునీరు

పి.గన్నవరం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): రబీకి సంబంధించి పంటకాల్వలకు ప్రస్తుతం 9850 క్యూసెక్కుల సాగునీరు వదులుతున్నామని ఇరిగేషన్ ఎస్‌ఈ కె.గోపీనాథ్ అన్నారు. పి.గన్నవరం అక్విడెక్టు వద్ద ప్రధాన పంటకాల్వను ఆయన పరిశీలించి అనంతరం మాట్లాడారు. సెంట్రల్ డెల్టాకు 1900 క్యూసెక్కులు, ఈస్ట్రన్ డెల్టాకు 2950 క్యూసెక్కులు, వెస్ట్రన్ డెల్టాకు 5000 క్యూసెక్కుల సాగునీరు పంపుతున్నట్లు ఆయన వివరించారు. వంతులు వారీ విధానం ద్వారా శివారు ప్రాంతాలకు సైతం పూర్తిస్థాయిలో సాగునీరందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంట చివరి సమయంలో నీటి ఎద్దడి తలెత్త కుండా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ జిల్లా కలెక్టర్లు ఇంజన్ల ద్వారా నీటిని తోడుకునేందుకు డీజిల్ నిమిత్తం రూ.40 లక్షలు నిధులు కేటాయించారని తెలిపారు. నీటి ఎద్దడి తలెత్తితే రెండు దఫాలు నీటిని తోడుకునే అవకాశం ఉందని రైతులకు ఎకరాకు పది లీటర్లు డీజిల్ ఇచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని చెప్పారు. ఔట్‌సోర్సింగ్ లష్కర్లకు ఎస్‌డీఎంఎఫ్ నిధులు ద్వారా జీతాలు ప్రభుత్వం జీతాలు ఇస్తుందని ఈమేరకు అధికారులు బిల్లులు సిద్ధం చేశామన్నారు. పి.గన్నవరం అక్విడెక్టు నిర్వహణ నిమిత్తం నిధులు కేటాయించేలా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామన్నారు. స్థానిక అధికారులు ఇప్పటికే రూ.కోటి రూపాయల పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారని తెలిపారు. అలాగే ఛానళ్ల పరిధిలోని బలహీనంగా ఉన్న పంటకాల్వలను అభివృద్ధి చేయడానికి నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతామని ఎస్‌ఈ చెప్పారు. అనంతరం హస్పటల్‌చానల్, ఇసుకపూడి నీటిసంఘం పరిధిలోని పలు పంటకాల్వలను ఆయన పరిశీలించారు. ఎస్‌ఈ వెంట డీఈ ఆర్.నాగేంద్రకుమార్, జేఈలు ఏ.నాయుడు, సుందర్‌సింగ్, సిబ్బంది ఉన్నారు.



పి.గన్నవరం అక్విడెక్టు వద్ద పంటకాల్వను పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ గోపినాథ్

జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి



లక్కవరంలో జనసేన సభలో ఎమ్మెల్యే దేవ

మలికిపురం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఈనెల14న చిత్రాడలో జరుగు ఆవిర్భావ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. లక్కవరం ఎంజీ గార్డెన్స్‌లో రాజోలు నియోజకవర్గ జనసేన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజోలు నియోజకవర్గం నుంచి సొంత వాహనాలు కాకుండా ఆర్టీసీ బస్సులను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంల, మల్లిపూడిస త్తిబాబు, ఎస్.శ్రీనివాస్, తాడి మోహన్‌కుమార్, గుండాబత్తుల తాతాజీ, పినిశెట్టి బుజ్జి, డాక్టర్ రాపాక రమేష్‌బాబు, దిరిశాల బాలాజీ, గుబ్బల రవికిరణ్, గుబ్బల ఫణికుమార్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

జనసేన సభకు తరలిరండి

అల్లవరం మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం మండలం చిత్రాడ వద్ద ఈ నెల 14న జరిగే జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. జనసేన సభ విజయవంతానికి కార్యకర్తలు కృషి చేయాలని కంకిపాటి వీరబాబు, పిండి గణపయ్య, మేడిద శంకరరావు, నల్లా రాము, గుర్రం కృష్ణ, కంకిపాటి గోపి, చిట్నీడి శ్రీనివాస్, పిల్లా ప్రసాద్, పోలిశెట్టి బాబు విజ్ఞప్తి చేశారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

అమలాపురం టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అమలాపురం హైస్కూలు సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పార్టీ జిల్లాశాఖ అధ్యక్షుడు, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, గెడ్డం సంపదరావు, సంసాని బులినాని, రెడ్డి సత్యనాగేంద్రమణి, పుగాకు శ్రీను, కేతా భానుతేజ, వంటెద్దువెంకన్నాయుడు, కుడుపూడి భాగ్యలక్ష్మి-బాబు, పినిపే శ్రీకాంత్, గొవ్వాల రాజేష్, కముజు రమణ, దాసరి అరుణ, జాన గణేష్, చెల్లుబోయిన నాని తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం, (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ముమ్మిడివరంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి పార్టీ నాయకులు, అభిమానుల మధ్య కేక్‌ను కట్‌చేశారు. తొలుత పోలమ్మ చెరువుగట్టు వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మండలంలో అయినాపురం, అన్నంపల్లి, పదో షైలురాయి. కొత్తలంక, పలు గ్రామాల్లో పార్టీ నాయకులు పార్టీ ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ, నాయకులు పెయ్యల చిట్టిబాబు, పెన్మెత్స చిట్టిరాజు, ఢిల్లీ నారాయణ, నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, ఎంపీపీలు కోలా గంగాభవానీ, మిరియం జ్యోతి, కాశి బాలమునికుమారి, కుడుపూడి శంకరరావు, దొమ్మేటి శామ్యూల్‌సాగర్, కోలా బాబ్జి, జగతా బాబ్జి, బొంతు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు కిట్లు పంపిణీ

కాట్రేనికోన, మార్చి 12(ఆంధ్రజ్యోతి): సాపేవారిపల్లె హైస్కూల్లో బుధవారం పీఎంసీ చైర్మన్ కాశి శ్రీనుబాబు అధ్యక్షతన టెన్త్ విద్యార్థులకు ప్రేరణ సమావేశం జరిగింది. పాఠశాల పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ఎస్ఐ జంగా పురుషోత్తం దంపతులు సమకూర్చిన 54పరీక్ష కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్‌ఎం ఆర్. రమేష్‌నాయుడు, ఎన్ఎస్ సత్యనారాయణ, ఎస్‌బీఎస్‌ఎన్ మూర్తి, ఏఎస్ డీఎన్‌వీఎస్ఎస్ ప్రసాద్, గెడ్డం ప్రదీప్, వి.ఉదయిని, ఎస్.సురేష్, టి.సుబ్బారావు, బూల సాగర్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

అంతర్వేది, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించారు. ఎంపీపీ వీరా మల్లిబాబు అధ్యక్షతన డ్వామా పీడీ ఎస్. మధుసూదన్ తనిఖీ ప్రజావేదిక అధికారిగా పరిశీలన చేశారు. ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు మండలంలో 1,125పనులకు సంబంధించి రూ.8,01,52,500 సామాజిక తనిఖీని కనకారావు ఆధ్వర్యంలో ఆరుగురు డీఆర్పీలు, 17మంది వీఎస్ఏలు మార్చి 1నుంచి 11వరకు నిర్వహించారు. ఈసామాజిక తనిఖీలో రూ.3,200 ఫైన్ వేసినట్టు తెలిపారు. అనంతరం మధుసూదన్ మాట్లాడుతూ సఖినేటిపల్లి ఉపాధిహామీ పథకంలో ప్రథమస్థానంలో నిలిచిందని సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.సూర్యనారాయణ, జిల్లా అంబుడ్స్‌మెన్ అడపా వెంకటశ్రీనివాస్, హెచ్‌ఆర్ మేనేజర్ సత్యనారాయణ, ఏపీవో ఎండీ నాగప్రసాద్, కె.రవికిరణ్, జేఈ ఎన్.శ్రీనివాస్, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పదో రోజు నిరసన

అల్లవరం మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఓడలరేవు గ్రామాన్ని దత్తత తీసుకోవాలని, స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని, ఓడలరేవును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న డిమాండ్లపై గ్రామస్తులు చేస్తున్న ఆందోళన బుధవారం పదో రోజు కొనసాగింది. డిమాండ్లపై ఓఎన్జీసీ అధికారులు స్పందించి చర్చల ద్వారా న్యాయం చేయాలని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు అన్నారు. శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. దీక్షలో కొల్లు విష్ణుమూర్తి, నాతి లెనిన్‌బాబు, కొప్పాడి వెంకటరామకృష్ణారావు, పొలమూరి వెంకటరెడ్డి, పినపోతు రామకృష్ణ, నాగాబత్తుల గోపి, పినపోతు ప్రకాష్, ఇల్లింగి శ్రీనివాస్, తాడి ధనుంజయ, కలిగిటి ఏసుబాబు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

ఆత్రేయపురం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతీ, యువకులకు పలు కార్పొరేషన్ల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరామన్ తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈనెల 22లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పుదుచ్చేరి వార్షిక బడ్జెట్ రూ.13,600కోట్లు



బడ్జెట్ ప్రవేశ పెడుతున్న సీఎం రంగసామి

- 17సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం రంగసామి

యానాం,మార్చి 12(ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి వార్షిక బడ్జెట్ 2025-26 సంవత్సరానికి రూ.13,600కోట్ల బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి హోదాలో పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగాసామి ప్రవేశ పెట్టారు. పుదుచ్చేరి అసెంబ్లీ హాలులో బుధవారం జరిగి సమావేశంలో బడ్జెట్‌ను సీఎం ప్రవేశపెట్టారు. ముఖ్యంగా పుదుచ్చేరి చరిత్రలో 17సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి రంగసామి కావడం విశేషం. పుదుచ్చేరి స్వంత ఆదాయం వసూళ్లు రూ.7641కోట్లుగా అంచనా వేసినట్లు తెలిపారు. రాష్ట్ర విపత్తు సహాయ నిధితో సహా కేంద్ర సహాయం రూ.34,32.18కోట్లు, సెంట్రల్ ఫండ్ రూ.25కోట్లు, కేంద్ర పాయోజిత పథకాల కింద రూ.400కోట్లను అంచానవేసినట్లు తెలిపారు. ఆర్థికటోలు అందరాన్ని పుద్చేందుకు రూ.2401.42కోట్లు మేరకు చర్చలు జరిపి ఋణం సీలింగ్‌లో కేంద్రప్రభుత్వం తన ఆమోదాన్ని తెలిందన్నారు. బడ్జెట్లో యానాంకు ప్రాధాన్యత కల్పించారని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అన్నారు.

వైసీపీ ఎన్ని డ్రామాలు వేసినా కూటమి వైపే యువత



పి.గన్నవరం:12 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఎన్ని నాటకాలు, డ్రామాలు ఆడినా రాష్ట్రంలో యు వత మాత్రం కూటమి ప్రభుత్వం వైపే ఉన్నా రని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారా యణ అన్నారు. వైసీపీ హ యాంలో యువతకు తీవ్ర అన్యా యం చేసిన జగన్‌రెడ్డి ఇప్పుడు యువత పోరు ఎందుకు చేస్తున్నారని బుధ వారం ఆయన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ల నాయకత్వాన్ని యువత కోరు కుంటుందన్నారు. జగన్ సీఎంగా ఉన్న సమ యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చకుండా వారి భవిష్యత్తుతో ఆటలాడుకున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఉన్న అమర్‌రాజా బ్యాటరీస్ గ్రూపు కంపెనీలు, అదాని డేటా సెంటర్ కంపెనీలను బయటకు పంపి యువతకు మొండి చెయ్యి చూపారని ఆయన విమర్శించారు. కూట మి ప్రభుత్వం యువతకు ఉద్యోగ కల్పన నిమిత్తం రాష్ట్రం లోకి పలు కంపెనీలను తీసుకు వచ్చే విధంగా చర్యలు చేపట్టిం దని, ఈసమయంలో యువత పోరు కార్యక్రమాన్ని రూపొం దించడం హస్యాస్పదంగా ఉందన్నారు. ప్రస్తు తం రాష్ట్రంలో పలు విభాగాల విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయని, యువత పోరు కార్యక్రమం పెట్టి వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రణాళిక ఫీజు బద్ధంగా ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువత భవిష్యత్తుకు బాటలు వేసే కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే హక్కు వైసీపీకి లేదని ఎమ్మెల్యే అన్నారు.

పూర్వ విద్యార్థుల సౌజన్యంతో డైనింగ్ హాల్ నిర్మాణం

అయినవిల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1975-80 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సౌజన్యంతో నిర్మించిన డైనింగ్ హాలును బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిమ్మకాయల గణేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో డీఈవో మాట్లాడుతూ దాతల సమన్వయంతో విద్యార్థులకు చక్కని భోజనశాల నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రధాన దాత అంబటి మురళీమోహనరావు కృషిని కొనియాడారు. దాతను సత్కరించారు. కొత్తపేట, అమలాపురం ఉప విద్యాశాఖాధికారులు పి.రామలక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

ముమ్మిడివరం, మార్చి 10(ఆంధ్రజ్యోతి): వెనుకబడిన తరగతుల వారికి స్వయం ఉపాధి, జనరిక్ ఫార్మసీ చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు, మేదర, కుమ్మరి, శాలివాహన, వృత్తిదారులకు బ్యాంకు రుణాలు ప్రభుత్వ సబ్సిడీతో ఆర్థిక సహాయం మంజూరు చేస్తుందని కమిషనర్ పి.రవివర్మ తెలిపారు. వెనుకబడిన తరగతులు ఆర్యవైశ్య, రెడ్డి, క్షత్రియ, కమ్మ, బ్రాహ్మణ, ఈబీసీ సామాజిక వర్గాల వారికి జిల్లా బీసీ కార్పొరేషన్‌ల ద్వారా వివిధ పథకాలకు సంబంధించి స్వయం ఉపాధి, జనరిక్ ఫార్మసీ చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు బ్యాంకు రుణాలు ప్రభుత్వ సబ్సిడీతో ఆర్థికసాయం చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి సామాజికవర్గాలవారికి స్వయం ఉపాధి గ్రూపు పథకాల క్రింద బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సబ్సిడీతో ఆర్థికసాయం మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దారిద్ర్యయ రేఖకు దిగువన ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఈనెల22లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

విశ్వరూప్ పరామర్శ

కాట్రేనికోన, మార్చి 12(ఆంధ్రజ్యోతి): కాట్రేనికోన ఎంపీపీ పాలెపు లక్ష్మి ఇటీవల మృతి చెందారు. మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ బుధవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పల్ల సర్పంచ్ మల్లాడి వీరబాబ్జి పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

అంబాజీపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి కేఎన్ శ్రీనివాస్ అధ్యక్షతన అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం జరిగింది. పీహెచ్‌సీలో అవసరమైన మందులు, కుక్కకాటు, పాముకాటు వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. సమావేశంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, సీహెచ్‌వో బి.అప్పారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వరహాలబాబుకు ఉత్తమ అవార్డు

అమలాపురం రూరల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): అమలాపురం ఆర్టీసీ డిపోలో ఓపీఆర్ఎస్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ జిల్లాస్థాయిలో లైజన్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్.వరహాలబాబు సేవలను గుర్తించి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోన్-2 విజయవాడ అధికారులు ప్రశంసాపత్రంతో పాటు రూ.500నగదు బహుమతి ప్రకటించారు. స్వల్పకాలంలో 45 నూతన బస్సులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయించడంతో పాటు సకాలంలో స్పెషల్ సర్వీసు బస్సులను అందించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ అవార్డు అందించారు. అమలాపురంలో జిల్లా ప్రజా రవాణాధికారి ఎన్.శ్రీనివాసరావు నుంచి వరహాలబాబు అవార్డు అందుకున్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తి, ట్రాఫిక్ సూపర్‌వైజర్ ప్రతిమాకుమారి, డీపీటీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాగుపై రైతులకు అవగాహన

పి.గన్నవరం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ముంగండ గ్రామంలో ఉద్యాన శాఖ, సర్వేసాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యానశాఖ అధికారి దిలీప్‌కుమార్, కంపెనీ జీఎం కె.జె.ప్రభాకరరావు, ఏజీఎం పి.వీరభద్రరావు, మేనేజర్ బి.కృష్ణంరాజు మాట్లాడుతూ నూనె గింజల ఉత్పత్తికి దేశంలో అధిక డిమాండ్ ఉండటంతో మార్కెటింగ్ సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆయిల్‌పామ్ సాగుపై 30 నుంచి 35ఏళ్ల వరకు స్థిరమైన ఆదాయం వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంతర పంటలకు సబ్సిడీ అందించి తోడ్పాటు ఇస్తుందన్నారు. మాజీ ఎంపీపీ అంబటి భూలక్ష్మి, కుసుమ వెంకటేశ్వరరావు, అంబటి కోటేశ్వరరావు, వెంకటరామన్న గుడెం ఉద్యానశాఖ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

నగదు లేక...ఖాతాదారుల ఇబ్బందులు

మామిడికుదురు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మామిడికుదురు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో నగదు లేక ఖాతాదారులు గగ్గోలు పెడుతున్నారు. 216 జాతీయ రహదారిపక్కన గల ఏటీఎంకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి తమ లావాదేవీలను జరుపుకుంటుంటారు. వారం రోజులుగా ఏటీఎంలలో నగదు లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నగదు లేని ఏటీఎంకు సెక్యూరిటీ గార్డుతో కాపలా ఎందుకుని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏటీఎం సెంటర్‌లో రెండు ఏపీఎం మెషీన్లు ఉన్నప్పటికీ నగదు లేకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అలంకారప్రాయంగా బ్యాంకువారు రెండు ఏటీఎంలు పెట్టి ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపిస్తున్నారు.

కల్వర్టు పనుల పరిశీలన

మలికిపురం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): విశ్వేశ్వరాయపురంలో రూ.30లక్షలతో నిర్మాణం చేస్తున్న ఆర్అండ్‌బీ కల్వర్టు పనులను రాజోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పరిశీలించారు. పనులను వేగవంతంగా చేయాలని, నాణ్యతతో చేయాలని అధికారులు సూచించారు.

ధూమపాన వ్యతిరేక దినోత్సవం

యానాం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పొగ తాగడం మానేస్తే శారీరక, మానసిక ఆరోగ్యకమైనా ప్రయోజనాలు కలుగుతాయని యానాం జిప్‌మెర్ కన్సల్టింగ్ యూనిట్ వైద్య బృందం వివరించింది. బుధవారం అంతర్జాతీయ ధూమపాన వ్యతిరేక దినోత్సవాన్ని యానాం జిప్‌మెర్‌లో నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఏటా పది లక్షల మంది ధూమపానం కారణంగా చనిపోతున్నారని వివరించారు. ధూమాపానం వల్ల కలిగే అనార్థాలు చిత్రాలు, స్కిట్ల ద్వారా ఆసుపత్రికి వచ్చే రోగులకు వివరించారు. నేషనల్ టొబాకో క్విట్‌లైన్ సర్వీసస్ టోల్‌ఫ్రీ నంబరు 1800112356 ఫోన్‌చేసి సహాయం పొందవచ్చన్నారు. జిప్‌మెర్ ప్రధాన వైద్యాధికారి ఆనందరాజు, వైద్యులు సుభాషిణి, శ్రీలక్ష్మి, రేఖ, ప్రతిభ, ఉష, తమిళ్‌సెల్వన్, నల్లా రమణ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు పరిశీలన

యానాం,మార్చి12(ఆంధ్రజ్యోతి):స్థానిక కురసాంపేట మంచినీటి ట్యాంకును పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పరిశీలించారు. వారం రోజులుగా గ్రామంలో మంచినీటి సదుపాయం లేకపోవడంతో ట్యాంకు వద్ద గ్రామస్తులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో అధికారులతో కలిసి ట్యాంకును పరిశీలించారు. అక్కడికి వచ్చిన స్థానిక మహిళలు, గ్రామప్రతినిధులతో మల్లాడి మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకుని అధికారులకు వివరించారు. మోటార్లను బాగుచేయించి తాగునీటిని అందించాలని అధికారులకు మల్లాడి సూచించారు.

వాకర్స్ హెల్త్‌క్లబ్ అధ్యక్షుడిగా వరప్రసాద్

అమలాపురం టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): అమలాపురం వాకర్స్ హెల్త్‌క్లబ్ అధ్యక్షుడిగా బోనం సత్యవరప్రసాద్ రెండోసారి ఎన్నికయ్యారు. అమలాపురం ఆఫీసర్స్ క్లబ్‌లో ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ప్రభావతి, వరప్రసాద్‌తో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకరం చేయించారు. కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెల్త్ క్లబ్ గౌరవాధ్యక్షుడిగా డాక్టర్ బి.రాఘవేంద్రరావు, కార్యదర్శిగా బూరగాయల శివరామకృష్ణ, కోశాధికారిగా పడాల నాయుడు, ఉపాధ్యక్షులుగా నూకల సత్యనారాయణ, చింతలపూడి సత్తిబాబు, గుర్రం రామకృష్ణ, డైరెక్టర్‌గా మోకా వెంకటసుబ్బారావు తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అల్లాడ శరత్‌బాబు పాల్గొన్నారు.

ఆక్వా చెరువుల తొలగింపు

అంతర్వేది, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఎన్జీటీ ఆదేశాల మేరకు సీఆర్‌జడ్ పరిధిలో ఉన్న ఆక్వా చెరువులను తొలగిస్తున్నట్టు ఫిషరీఎస్ ఏడీ హర్షవర్ధన్ తెలిపారు. సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం గ్రామంలో బుధవారం కొన్ని ఆక్వాచెరువులను ప్రొక్లెయిన్ సాయంతో రెవెన్యూ అధికారులు తొలగించారు. ఇటీవల వచ్చిన ఎన్జీటీ ఆదేశాలను తీర ప్రాంతంలో ఉన్న చెరువులను తొలగిస్తున్నట్టు రైతులకు వారు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ రామరాజు, వీఆర్వోలు సీహెచ్ శ్రీను, ఎ.ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థుల స్థాయి ఆధారంగా బోధన జరగాలి

ఐ.పోలవరం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థి స్థాయి ఆధారంగా బోధన ఉండాలని సమగ్ర శిక్ష ఏఎంవో పి.రాంబాబు అన్నారు. మురమళ్ళ హైస్కూల్లో బుధవారం నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఉపాధ్యాయుల జ్ఞానసంపాదనను పెంపొందించుకునేందుకు క్లస్టర్ కాంప్లెక్స్‌లు వేదికలుగా ఉండాలన్నారు. ఎంఈవో కొండారెడ్డి, హెచ్‌ఎం మట్టపర్తి శ్రీనివాసరావు, సీఆర్‌ఎంటీలు సురేష్, రోహిణి పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు

పి.గన్నవరం, మార్చి12(ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమందిశగా కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుందని టీడీపీ కన్వీనర్ నామన రాంబాబు అన్నారు. మహిళల సంక్షేమానికి ఆర్థిక పరిపుష్టికి అధిక ప్రాధాన్యం ఇస్తూ 2025-26 బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమానికి రూ.4332కోట్లు కేటాయించిందన్నారు. పి.గన్నవరం టీడీపీ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు66శాతం ఉండగా జగన్ పాలనలో 96శాతం నమోదు కావడం మహిళల భద్రతలో జగన్‌రెడ్డి డొల్లతనాన్ని తెలియచేస్తుందన్నారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలోని మహిళలను న్యాయం ఎక్కడ చేస్తారని ఆయన ప్రశ్నించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, బొంతు పెదబాబు, సంసాని పెద్దిరాజు, గణపతి వీరరాఘవులు, ముచర్ల సాయిసత్యనారాయణ, బొండాడ నాగమణి, అంబటి భూలక్ష్మి, చెల్లుబోయిన గంగాదేవి, కుంపట్ల నాగలక్ష్మి, పులపర్తి చినవెంకటలక్ష్మి, శేరు శ్రీనబాబు, గుత్తులు రామకృష్ణ, కుంపట్ల నాయుడు, ఉంద్రాజవరపు శాంతకుమారి, వేమన గంగాధర్ పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ

అయినవిల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): యలకల్లంక గ్రామంలో అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతారామలక్ష్మణ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠలు వైభవంగా నిర్వహించారు. బుధవారం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం, పీఠార్చనలు, బీజన్యాసం, రత్నన్యాస, గర్తన్యాస, యంత్రస్థాపన అనంతరం స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠలు నిర్వహించారు. పూర్ణాహుతి హోమం, పండిత సత్కారం, మహదాశ్వీరచనం, స్వస్తివాచనం, శాంతి కల్యాణం చింతా వీరభద్రరావు సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అన్నసమారాధన నిర్వహించారు. యానాం మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు, బీజేపీ నాయకులు కర్రి చిట్టిబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ జాగృతి క్లబ్ నూతన కార్యవర్గం

అమలాపురం టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): అమలాపురం వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో వాసవీజాగృతి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది. డిస్ట్రిక్ట్ గవర్నర్ నాగుమల్లి రాజారావు ఆధ్వర్యంలో బుధవారం క్లబ్ అధ్యక్షుడిగా పసలపూడి సతీష్, కార్యదర్శిగా తటవర్తి వెంకటసుబ్రహ్మణ్యం, కోశాధికారిగా యర్రమిల్లికుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు.

పరీక్షా సామగ్రి అందజేత

పి.గన్నవరం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులకు సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని అందించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కె.ఏనుగుపల్లి, పి.గన్నవరం, ఆర్.ఏనుగుపల్లి, ఎల్.గన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థులు 300మందికి ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి పరీక్షా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో ఎంఈవో కె.హెలీనా, ప్రధానోపాధ్యాయులు డీఎస్‌వీ ప్రసాద్, ఫౌండేషన్ ఫౌండర్ పైడి రాజేష్, స్కూల్ కమిటీ చైర్మన్ నల్లా దుర్గారావు, నల్లా పెద్దకాపు, ఉపాధ్యాయులు గన్నవరపు అమ్మిరాజు, సభ్యులు కోట రాహుల్, రవి, సాయి పాల్గొన్నారు.

యువత పోరు కాదు.. దగా పోరు!

పి.గన్నవరం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వైసీపీ చేపట్టింది యువత పోరు కాదని, ఆంధ్ర రాష్ట్ర యువతకు చేసిన దగా పోరు అని టీడీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్‌రాజు ఒక ప్రకటనలో విమర్శించారు. 2014-19 టీడీపీ పాలనలో 16లక్షలమంది విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ ఇస్తే జగన్‌రెడ్డి పాలనలో కాలయాపన చేస్తూ ఏడు లక్షల మంది పేద విద్యార్థులను మోసగించారన్నారు. వైసీపీ హయాంలో పెట్టిన బకాయిలతో అర్హులైన విద్యార్థులు ఉన్నత విద్య చదివే అవకాశం కోల్పోయారన్నారు. యువతకు, విద్యార్థులకు చేసిన అన్యాయంతోనే 2024లోకూటమిని అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించుకున్నారన్నారు. మాయ మాటలు చెప్పినందుకే రాష్ట్ర ప్రజలు 11సీట్లు ఇచ్చారని, ఇంకా సిగ్గు రాలేదా అని ప్రశ్నించారు.

తాచుపాము హల్‌చల్

అంబాజీపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): గంగలకుర్రు అగ్రహారం రామాలయం సమీపంలోని గ్రంధి సత్యనారాయణ ఇంట్లో తాచుపాము హల్‌చల్ చేసింది. స్నేక్‌క్యాచర్ గణేష్‌వర్మకు సమాచారం ఇవ్వడంతో అతడు వచ్చి తాచుపామును డబ్బాలో బంధించి తీసుకెళ్లాడు.

డిగ్రీ కళాశాలకు భూమి కేటాయింపు

ముమ్మిడివరం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి 3.20ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసినట్టు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రస్తుతం జూనియర్ కళాశాల ప్రాంగణంలో తరగతులు నిర్వహిస్తున్నారు. రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను విద్యాశాఖమంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఆయన స్పందించి ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లడంతో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి 3.20ఎకరాల భూమి కేటాయించారని, త్వరలోనే భవన నిర్మాణాలు చేపడతారని ఎమ్మెల్యే సుబ్బరాజు తెలిపారు.

వాడపల్లి వెంకన్న ఆదాయం రూ.2.39లక్షలు



విరాళం ఇచ్చిన దాతకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ఆత్రేయపురం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి బుధవారం పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీనెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.2,39,519 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి విజయవాడకు చెందిన సోమిశెట్టి అంజనేయులు కుటుంబ సభ్యులు రూ.1,00,116 విరాళం ఇచ్చారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వారికి స్వామివారి చిత్రపటం అందచేశారు. ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఈవో పరిశీలించారు.

జెసీసీ చైర్మన్ పూజలు: వాడపల్లి ఆలయంలో బుధవారం జెంపన కనస్ట్రక్షన్స్ ఛైర్మన్ జెఎస్ఎన్ రాజు కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. వేద పండితుల ఆశీర్వచనం అందుకున్నారు. దాతల సహకారంతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఉపకమిషనరు ఆయనకు తెలిపారు. ఈయన వెంట ముదునూరి వెంకట్రాజు, సయ్యపురాజు రామకృష్ణంరాజు, వై.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సదస్యం, పండితాశీర్వచనం



సదస్యం నిర్వహిస్తున్న దృశ్యం

కపిలేశ్వరపురం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): అంగరలో ఉన్న శ్రీ వేణు గోపాలస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు బుధవారం సదస్యం, పండిత ఆశీర్వచనం నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఎస్ఎల్ఎన్బీ శ్రీనివాసాచార్యులు తదితరుల సహాయంతో స్వామివారికి అర్చనలు, నిత్య హోమాలు, బలిహరణ తదితర కార్యక్రమాలను జరిపారు. గురువారం రాత్రి ఆలయ అర్చకుడు సంపర వేణుగోపాల సింగుబాబు ఆచార్యులతో నూకాలమ్మ ఆలయం వద్ద చోర సంవాద కథా శ్రవణం, గ్రామోత్సవం జరపనున్నట్టు ఆలయ ఈవో రాంబాబు రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్న భక్తులు

రావులపాలెం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): రావులపాలెంలోని వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సూర్యప్రభ వాహనసేవతో పాటు, రాత్రి చంద్రప్రభ వాహనసేవను ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఖండవల్లి రాజేశ్వరవరప్రసాద్ చార్యులు ఆధ్వర్యంలో వాడపల్లి కమలనాథ్ అర్చకత్వంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులు, గోవిందమాలధారులు ఆయా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. వీటి ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ పడాల పెదవెంకటరెడ్డి పర్యవేక్షించారు.



పామర్రు పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నాపత్రాలను భద్రపరుస్తున్న ఉపాధ్యాయులు

టెన్త్ పశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్‌లో పదిలం

కె.గంగవరం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఈనెల 17 నుంచి జరగనున్న పదవ తరగతి ప్రశ్నాపత్రాలు పామర్రు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. స్టేషన్‌కు వచ్చిన ప్రశ్నాపత్రాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచి సీల్ వేశారు. మండలంలో కోటిపల్లి, గంగవరం, పామర్రు, దంగేరు ఉన్నత పాఠశాలల్లో పదవ పరీక్షలు జరగనున్నాయి. వీటికి సంబంధించిన మొదటి సెట్ ప్రశ్నా పత్రాలు వచ్చాయని, గురువారం సెట్ 2 కూడా వస్తాయని రూట్ ఆఫీసర్ అంజనేయులు తెలిపారు.

మున్సిపల్ మార్కెట్ ఆశీలు వేలంపాట



మండపేటలో ఆశీలుపాట నిర్వహిస్తున్న దృశ్యం

మండపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మండపేట మున్సిపల్ మార్కెట్ ఆశీలు వేలంపాట బుధవారం మున్సిపల్ కమీషనర్ టీవీ రంగారావు చాంబర్‌లో నిర్వహించారు. పట్టణంలో మార్టిన్‌లో వాహనాల పాటను చింతల శ్రీనివాస్ రూ26.50 లక్షలకు దక్కించుకున్నారు. ఈ పాటలో చింతల శ్రీనివాస్‌కు పోటీగా బి.వెంకటలక్ష్మి రూ.26.40 లక్షలు, శేషపల్లిరాజు రూ.26.30 లక్షలకు పాటవేయగా ముగ్గురిలో చింతల శ్రీనువాస్ వేసిన రూ.26.50 లక్షలకు దక్కించుకున్నారు. గతంలో ఆశీలుపాటను రూ.26.26 లక్షలకు నందికోళ్ల శ్రీను దక్కించుకోగా అతని కంటే ఈ ఏడాది చింతల శ్రీనువాస్ రూ.24వేలు ఆదనంగా పాడుకుని దక్కించుకున్నాడని కమిషనర్ తెలిపారు. కబేళా వేలం పాటను పట్టణానికి చెందిన మహ్మద్ అతావుర్ రెహమాన్ రూ.1.12 లక్షలకు దక్కించుకున్నారు. గతేడాది రూ.1.03 లక్షలకు వెళ్లిన వేలం పాట ఈ ఏడాది మరో రూ.9వేలు ఆదనంగా పెంచి అల్తాఫ్ పాటను దక్కించుకున్నారు. వేలంపాటలో ఆర్‌వో శాస్త్రి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత



విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందిస్తున్న దృశ్యం

మండపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఏడిద జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పాఠశాల పూర్వపు విద్యార్థిని బోనగిరి పాపా రావు, సత్యవేణి దంపతులు పరీక్ష అట్టలు, పెన్నులను అందించారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు భయం లేకుండా, ధైర్యంగా రాయాలని విశ్రాంత అధ్యాపకులు గెడా శ్రీనివాస్ అన్నారు. ఏడిద జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధ వారం ఇన్‌చార్జి హెచ్ఎం గుణ్ణం శివభాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు పరీక్ష సామగ్రి పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసీపీది యువతపోరు కాదు..దగాపోరు

కొత్తపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వైసీపీ తలపెట్టిన యువతపోరు ఒక దగాపోరు కార్యక్రమమని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన కొత్తపేటలో ఒక ప్రకటన విడుదల చేశారు. 2014-19 టీడీపీ పాలనలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ అమలు చేస్తే జగన్‌రెడ్డి పాలనలో కేవలం 7లక్షల మందికి అమలు చేసి మిగిలిన విద్యార్థులను మోసగించిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో పెట్టిన బకాయిల వల్ల డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ట్రిపుల్ ఐటీ వంటి కోర్సులు చేసిన విద్యార్థులు ఉన్నత విద్య చదివే అవకాశం లేకుండా ఉద్యోగ అవకాశాలు కోల్పోయి అష్టకష్టాలు పడ్డారన్నారు. వైసీపీ పాలనలో రూ.4271 కోట్ల ఫీజు బకాయిలు పెట్టింది మీరు కదా అని ప్రశ్నించారు. మీ మాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో నేటి యువత లేదన్నారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం



ఆత్రేయపురం మండలంలోని ఉచ్చిలి ఎత్తిపోతల పథకం. పక్క చిత్రంలో పాడైపోతున్న పంపింగ్ వ్యవస్థ. నీరులేక ఎండిపోయిన కాలువ

నిరుపయోగంగా ఉచ్చిలి ఎత్తిపోతల పథకం

• పనిచేయని మోటార్లు • మూసుకుపోతున్న కాలువలు • గత ప్రభుత్వంలో మూతపడిన వైనం

ఆత్రేయపురం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): శివారు ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాల్సిన ఎత్తిపోతల పథకం మూతపడింది. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ స్కీమ్ ద్వారా చుక్కనీరు పంట పొలాలను తడపలేదు. వందల ఎకరాల ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బోర్ల ద్వారా పంటలను పండించుకుంటున్నారు. ఆత్రేయపురం మండలం ఉచ్చిలి ఎత్తిపోతల పథకం ద్వారా గత ప్రభుత్వ హయాంలో చుక్కనీరు కూడా పారలేదు. మోటార్లు మొరాయించగా వాటికి మరమ్మతులు చేసి సాగునీరు అందించడంలో అధికారులు విఫలమయ్యారన్న ఆరోపణలున్నాయి. ఈ పథకం పరిధిలో ఉచ్చిలి, ఆత్రేయపురం, లొల్ల, వాడపల్లి గ్రామాల్లో సుమారు 1500 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. ఈ స్కీమ్‌ను జలవనరుల శాఖ పరిధిలో నుంచి తొలగించి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ విభాగానికి అప్పగించారు. దీంతో అవి పట్టించుకున్న దాఖలాల్లేవు. గతంలో మూడు మోటార్ల ద్వారా ఈ పథకం నుంచి సాగునీరు అందించేవారు. ఆ తర్వాత మోటార్లు మొరాయించడంతో పాటు మరమ్మతులు చేయకపోవడంతో ఎత్తిపోతల పథకం మరుగునపడింది. దీంతో మోటార్లు, పైపులైన్లు సైతం తుప్పుపట్టిపోతున్నాయి. మరో వైపు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ స్కీమ్ పరిధిలోని పంటకాలువలు పిచ్చిమొక్కలతో మూసుకుపోయాయి. ఇదే అదనుగా ఆత్రేయపురం వద్ద పంట కాలువ కబ్జాకు గురైంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. పంపింగ్ స్కీమ్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి పంట కాలువలను శుభ్రం చేసి సాగునీరు అందించాలని రైతులు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఘనంగా మారెమ్మ అమ్మవారి జాతర

రాయవరం, మార్చి 12(ఆంధ్రజ్యోతి) మండలంలోని వెంటూరు గ్రామస్తుల ఆరాధ్య దైవం అయిన దండు మారెమ్మ అమ్మవారి జాతరను బుధవారం నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో జరిపారు. జాతరను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవారి ప్రతి రూపాలైన గరగలను గ్రామంలో ఊరేగించారు. గురువారం అమ్మవారి తీర్థం నిర్వహించనున్నట్టు నిర్వాహక కమిటీ తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పాఠశాల నూరు వసంతాల వేడుక సన్నాహక సమావేశం

ద్రాక్షారామ, మార్చి 12(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం వేగాయమ్మపేటలో 1928లో వాడ్రేవు విశ్వసుందరరావు నిర్మించిన శ్రీ మహాలక్ష్మమ్మ హిందూ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల శతవసంతాల వేడుకను నిర్వహించాలని గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. బుధవారం వేగాయమ్మపేటలోని పాఠశాల ఆవరణలో శత వసంతాల వేడుక సన్నాహక సమావేశం జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అంబటి తుకారం, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కుట్టుశిక్షణకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

ద్రాక్షారామ, మార్చి 12(ఆంధ్రజ్యోతి): బీసీ కార్పొరేషన్ పరిధిలో బీసీ ఏ,బీ,సీ,డీ,ఈ కేటగిరీల మహిళలు, ఈడబ్ల్యుఎస్ పరిధిలో కమ్మ, క్షత్రియ, బ్రాహ్మణ, ఇతర ఇబీసీ వర్గాలకు చెందిన, కాపు కార్పొరేషన్ పరిధిలో కాపు, ఒంటరి, తెలగ మహిళలకు కుట్టుమిషను శిక్షణ ఇస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు తెలిపారు. సంబంధిత మహిళలకు కొన్ని రోజులు శిక్షణ ఇచ్చి అనంతరం కుట్టుమిషన్‌ను ఉచితంగా అందిస్తామన్నారు. ఇప్పటికే కుట్టుపని చేస్తున్న , నేర్చుకోదలచిన వారు సచివాలయంలోగాని, ఈ సేవలో గాని ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఈనెల 22లోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్

ద్రాక్షారామ, మార్చి 12(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అకడమిక్ ఆడిట్ నిర్వహించారు. కళాశాల విద్యాశాఖ నియమించిన అధ్యాపకులు డాక్టర్ సీహెచ్ రామకృష్ణ, డాక్టర్ ఎం.ఆర్.గౌతమ్, డాక్టర్ వి.నారాయణరావు అకడమిక్ అడ్వైజర్లుగా డిగ్రీ కళాశాలలో డిపార్టుమెంటుల వారీగా రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

తాచుపాము హల్‌చల్

అంబాజీపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): గంగలకుర్రు అగ్రహారం రామాలయం సమీపంలోని గ్రంధి సత్యనారాయణ ఇంట్లో తాచుపాము హల్‌చల్ చేసింది. స్నేక్‌క్యాచర్ గణేష్ వర్మకు సమాచారం ఇవ్వడంతో అతడు వచ్చి తాచుపామును డబ్బాలో బంధించి తీసుకెళ్లాడు.

అయోడిన్ లోపంతో అనారోగ్య సమస్యలు



ఆశావర్కర్లకు ధృవీకరణ పత్రాలు అందిస్తున్న దృశ్యం

మండపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మహిళల్లో అయోడిన్ లోపం, రక్తహీనత కారణంగా అనారోగ్యం పాలవుతున్నారని టీడీపీనేత, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ అన్నారు. మండపేటలో ఆశా వర్కర్ల శిక్షణ ముగింపు కార్యక్రమం బుధవారం కామాక్షి కల్యాణ మండపంలో జరిగింది. దీనికి ఆయన హాజరై మాట్లాడారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐజిడి కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, సారధ్యంలో ఇన్‌స్టూట్ ఫర్ గ్లోబల్ అభివృద్ధి సంస్థ కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్ర మంలో వక్తలు పలు అంశాలపై మాట్లాడారు. రెండు రోజులపాటు జరిగిన సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆశా వర్కర్లకు పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, ఎమ్మార్పీఎస్, వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్ మాదిగ, నిర్వాహకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ



ఆలమూరులో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పరిశీలిస్తున్న డీఎస్పీ మురళీమోహన్

రావులపాలెం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి న్నట్టు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ తెలిపారు. బుధవారం రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, టౌన్ సీఐ శేఖర్‌బాబు ఎస్ఐలతో కలిసి డీఎస్పీ గోపాలపురం వంతెన వద్ద నుంచి పొట్టిలంక వరకు బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. గోపాలపురం, మల్లయ్యదొడ్డి, ఈతకోట, చొప్పెల్ల, పొట్టిలంకతో పాటు పలు ప్రాంతాల్లో పోలీసుల హెచ్చరిక బోర్డులు, స్టాపర్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నేరస్తుల కదలికలను గుర్తించేందుకు సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండేలా చూడాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

ఆలమూరు(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ తెలిపారు. జొన్నాడ నుంచి మడికి వరకు గల హైవేను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ప్రమాదాలు జరిగే స్థలాలను సీఐ సీహెచ్ విద్యాసాగర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. చెముడులంక హైస్కూలు నుంచి మడికి అంతర్ రాష్ట్ర కూరగాయల మార్కెట్ ప్రదేశాలను పరిశీలించామన్నారు. చొప్పెల్ల నుంచి మడికి వరకు సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. జొన్నాడ సెంటర్ వద్ద ఫ్లఓవర్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై ఆరా తీశారు. ఆయన వెంట ఎస్ఐలు ఎం.అశోక్, ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి




ఆలమూరులో జనసేన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

రావులపాలెం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): చిత్రాడలో 14న జరగనున్న జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తోట స్వామి అన్నారు. ఆయన మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

ఆవిర్భావ సభకు జనసమీకరణ

ఆలమూరు(ఆంధ్రజ్యోతి): పిఠాపురం లో జరిగే జనసేన ఆవిర్భావ సభకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు వెళ్లేందుకు జన సమీకరణ చేస్తున్నట్లు జనసేన నాయకులు తెలిపారు. ఆలమూరులో బుధవారం జనసేన మండల ప్రధాన కార్యదర్శి బైరిశెట్టి రాంబాబు, నాయకులు చల్లా బాబీ, ఎస్.పట్టాభి తదితరులు ఆవిర్భావసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆలమూరు మండలం నుంచి వచ్చే నాయకులు, కార్యకర్తలు ఆలమూరుకు చేరుకుని ఇక్కడ నుంచి రావులపాలెం వెళ్లి అక్కడ నుంచి బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీగా పిఠాపురం వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో సూర్యనారాయణ

రాయవరం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-2 వై.సూర్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పసలపూడి, చెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఈవో మాట్లాడుతూ ఉత్తమ విద్యా బోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కార్యోన్ముఖులు కావాలని తెలిపారు. రాయవరం, చెల్లూరు, పసలపూడి స్కూల్ కాంప్లెక్స్‌ల్లో ఉపాధ్యాయులకు సమావేశాలు నిర్వహించగా డీఆర్పీలు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశాల్లో ఆయా కాంప్లెక్స్‌ల హెచ్ఎంలు వి.శాంతి సునీత, ఎస్.ఆదినారాయణ, జి.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పెన్నుల పంపిణీ

రాయవరం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని పసలపూడి, వెదురుపాక గ్రామాల్లో పదో తరగతి విద్యార్థులకు బుధవారం దాతల వితరణతో పెన్నులు, పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. పసలపూడి గ్రామంలో స్థానిక శ్రీసీటి వద్ద విద్యా గణపతి ఆలయం వద్ద పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రగతి రామారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు కొత్తగుంట వెంకట రమణమూర్తి పూజలు చేశారు. అనంతరం పారిశ్రామికవేత్తలు తాడి శ్రీనివాసరెడ్డి, రాయుడు రామకృష్ణ, కొవ్వూరి గోపాలరెడ్డి వితరణతో విద్యార్థులకు పెన్నులు, పరీక్ష అట్టలు, పరీక్షలకు కావల్సిన సామగ్రి అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నూలు ఆదినారాయణ, ఉపసర్పంచ్ పోతంశెట్టి సాయి రామ్మోహనరెడ్డి, కొవ్వూరి భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వెదురుపాక గ్రామంలో మాజీ సర్పంచ్ కొండిపూడి సత్యప్రభ ఆమె భర్త ఏసురత్నం వితరణతో టెన్త్ విద్యార్థులకు పెన్నులు, పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. పది సంవత్సరాలుగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో పెన్నులు, ప్యాడ్‌లు, పరీక్షా సామగ్రిని అందిస్తున్న మాజీ సర్పంచ్‌ను ఆమె భర్తను హెచ్ఎం పి.రాంబాబు తదితరులు అభినందించారు. కార్యక్రమంలో కొండిపూడి చంటిబాబు, బత్తుల శ్రీనివాస్, గొడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు పోస్టాఫీస్‌లో ఆధార్‌కు ఫోన్ లింక్

మండపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పోస్టాఫీస్‌లో గురువారం ఆధార్‌కు ఫోన్ లింకును నిర్వహిస్తున్నామని పోస్ట్‌మాస్టర్ సుబ్బారెడ్డి తెలిపారు. ఆధార్‌కార్డు, ఫోన్‌తో వస్తే వెంటనే లింక్ చేస్తామన్నారు. ఆంధ్రాబ్యాంకు వీధిలో వున్న తమ కార్యాలయంలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

ఆత్రేయపురం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతీ, యువకులకు పలు కార్పొరేషన్ల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరామన్ తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈనెల 22లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మీసేవ, గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు గ్రామ సచివాలయంలో సంప్రదించాలని కోరారు.

వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జగన్ పోరుబాట

తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మమత



ఆలమూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): తన పాలనలో జరిగిన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పోరాటాలు చేస్తున్న వ్యక్తి వైఎస్ జగన్ అని తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి దండంగి మమత అన్నారు. జగన్ పాపాలు నేడు విద్యార్థులకు శాపాలుగా మారాయని ఆమె ధ్వజమెత్తారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. వైసీపీ తప్పు లను కూటమి ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్న ఆ పార్టీ నాయకుల తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ అధికారం కోల్పోయే నాటికి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.2100 కోట్లు, వసతి దీవెన రూ.1400 కోట్ల బకాయిలు ఉన్నారనే విషయాన్ని వైసీపీ నాయకులు గుర్తు పెట్టుకోవాలని మమత అన్నారు. విద్యార్థులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

వైసీపీ ఆవిర్భావ వేడుకలు

కె.గంగవరం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వైసీపీ ఆవిర్భావ వేడుకలను కె.గంగవరంలో బుధవారం నిర్వహించారు. ఎంపీపీ పంపన నాగమణి, మాజీ ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయ కులు పంపన సుబ్బారావు, తోకల శ్రీను, పెంకే రవిచంద్ర, మేడిశెట్టి గోవిందరాజు, సాదా వెంగళరావు, పిల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామ(ఆంధ్రజ్యోతి): వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని రామచంద్రపురం పట్టణంలో వైసీపీ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పిల్లి సూర్యప్రకాష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ ఛైర్మన్ కొలమూరి శివాజీ, ఎంపీపీ అంబటి భవానీ తదితరులు పాల్గొన్నారు.

మండపేట(ఆంధ్రజ్యోతి): వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆ పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి పలువురు నేతలు పతాకాన్ని ఎగురవేశారు. రాజారత్న సెంటరు వద్ద వున్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నేతలు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండపేట మున్సిపల్ ఛైర్మన్ పతివాడ నూక దుర్గారాణి, వైసీపీ నేతలు వేగుళ్ల పట్టాభి రామయ్య, కె.పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు. ఏడిదలో గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం తదితరులు ఆవిర్భావ దినోత్సవాన్ని జరిపారు. అనంతరం అమలాపురం కలెక్టరేట్‌కు వెళ్లారు.

రావులపాలెం(ఆంధ్రజ్యోతి): రావులపాలెం వైసీపీ కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరిపారు. ఈ వేడకల్లో కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం అక్కడ నుంచి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో అమలాపురం కలెక్టర్ కార్యాలయానికి యువత పోరు కార్యక్రమానికి వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల నిర్మాణానికి భూమి కేటాయింపు

ముమ్మిడివరం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి 3.20ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసినట్టు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రస్తుతం జూనియర్ కళాశాల ప్రాంగణంలో తరగతులు నిర్వహిస్తున్నారు. రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను విద్యాశాఖమంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే ఆయన స్పందించి ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లడంతో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి 3.20ఎకరాల భూమి కేటాయించారని, త్వరలోనే భవన నిర్మాణాలు చేపడతారని ఎమ్మెల్యే సుబ్బరాజు తెలిపారు.